## ప్రభుత్వ ఆస్పత్రిని తనిఖీ చేసిన వైద్య, ఆరోగ్య శాఖ కమీషనర్



2లో...


# కరీంనగర్ వార్త



కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

బుధవారం 20, సెప్టెంబర్ 2023 16 పేజీలు




2 లో..

# బయోమెట్రిక్‌కు బ్రేక్

- ఉత్తర్వులు జారీ చేసిన విద్యాశాఖ
- వెంటనే అమలు చేయాలని ఆదేశాలు
- ఫేస్ రికగ్నైజింగ్ అటెండెన్స్‌కు సన్నాహాలు

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం, జిల్లాపరిషత్ తదితర పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న టీచర్ల అటెండెన్స్ కోసం ఏర్పాటు చేసిన ఆధార్ అటెండెన్స్ సిస్టంకు (ఏబీఏఎస్) బ్రేక్ వేసింది. ఇకపై టీచర్ల అటెండెన్స్ విధానం కోసం ఏబీఏఎస్ విధానాన్ని పాటించరాదంటూ ఉత్తర్వులను వెంటనే అమలు చేయాలని ఈనెల 16వ తేదీతో కూడిన ప్రొసీడింగ్స్‌ను డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ (డీఎస్ఈ) ఉన్నతాధికారులు మంగళవారం విడుదల చేశారు. ఈవిషయాన్ని ఆయా జిల్లాల విద్యాశాఖ అధికారులు మండల విద్యాశాఖ అధికారులకు, హెచ్ఎంలకు తెలియపరుస్తూ ఆయా పాఠశాలలోని బయోమెట్రిక్ డివైస్‌లను వెంటనే హ్యాండ్ ఓవర్ చేసుకోవాలని ఉత్తర్వులలో పేర్కొన్నారు.

2వ పేజీలో...

# గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలి



- నిమజ్జన పాయింట్ల వద్ద క్రేన్, లైటింగ్, రక్షణ కంచెలు ఏర్పాటు చేయాలి
- గజ ఈతగాళ్ళను అందుబాటులో ఉంచాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి

వివరాలు 2 లో..

**కరీంనగర్ ప్రభాతవార్త:** జిల్లాలో ఈనెల 27, 28వ తేదీల్లో వైభవోపేతంగా గణేష్ నిమజ్జనం జరిపేందుకు అవసరమైన ఏర్పాట్లను పగడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి అన్నారు. మంగళవారం పోలీస్ కమిషనర్ సుబ్బారాయుడుతో కలిసి వినాయక నిమజ్జనం జరిపే కొత్తపల్లి చెరువు, చింతకుంట కెనాల్, మానకొండూర్ చెరువలను సందర్శించి ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. నిమజ్జనం పాయింట్ల వద్ద రక్షన కంచెలు, లైటింగ్, పెద్ద క్రేన్లు, చిన్న క్రేన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని, నిమజ్జనం ప్రాంతాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు.

# రాష్ట్రంలో 135 మందికి జీవిత ఖైదీ శిక్షలు



2లో...

- నేరం చేసిన వారికి శిక్ష పడాలి
- అధికారుల చొరవతో పెండింగ్ కేసులలో పురోగతి
- డిజిపి అంజనీ కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త :** ఈ సంవత్సరం రాష్ట్రంలోని వివిధ న్యాయస్థానంలో 135 కేసుల్లో జీవిత ఖైదులు విధించడం జరిగిందని డిజిపి అంజనీకుమార్ అన్నారు.

# గురుకుల పాఠశాలలో విద్యార్థినులకు అస్వస్థత



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** హుజురాబాద్ పట్టణంలోని కేసీ క్యాంపులో నిర్వహిస్తున్న మహాత్మ జ్యోతిబాపులే బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థినులకు అస్వస్థత విషయం సర్వత్ర చర్చనియాంశమైంది. పూర్తి వివరాల్లోకి వెళ్తే ఆదివారం రాత్రి నలుగురు విద్యార్థినులను హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



మహిళా ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి కొప్పుల ఈశ్వర్



**గొల్లపల్లి,ప్రభాతవార్త :** ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలో ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా మంగళవారం గొల్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య మహిళా కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి కొప్పుల ఈశ్వర్. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళలు తమకున్న ఆరోగ్య సమస్యలు చెప్పుకోలేక ఇబ్బందులు పడుతుంటారని దీనివల్ల అనారోగ్య సమస్యలు మరింత పెరిగే అవకాశం ఉంటుందన్నారు. మహిళల్లో అనారోగ్య సమస్యలను గుర్తించడానికి ఆరోగ్య మహిళా కేంద్రాలు ఎంతగానో ఉపయోగపడుతాయని అన్నారు. మహిళా ఆరోగ్య కేంద్రాల్లో మహిళా డాక్టర్లు, మహిళా సిబ్బంది ఉండడం వల్ల చెప్పుకోవడానికి వీలు ఉంటుందని, ఏ రాష్ట్రంలో కూడా లేని సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ చేపడుతున్నారని అన్నారు. ఈ కేంద్రాల్లో పిసిఓడి, థైరాడ్, క్యాన్స ర్, లాంటి ఎనిమిది రకాల వైద్య పరీక్షలు ఉచితంగా చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నక్క శంకర్, వైస్ ఎంపిపి ఆవుల సత్యం, ప్యాక్స్ చైర్మన్ డా. రాజసుమన్‌రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ కాంపెల్లి హనుమండ్లు, వైస్ చైర్మన్ కనుకుంట్ల లింగారెడ్డి, ఉప సర్పంచ్ మారం శేఖర్, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు బొల్లం రమేష్, ప్రధాన కార్యదర్శి చౌటపల్లి తిరుపతి, జిల్లా వైధ్యాధికారి పుప్పాల శ్రీధర్, ఉపవైధ్యాధికారి డాక్టర్ శ్రీనివాస్, సిబ్బంది అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బయోమెట్రిక్‌కు బ్రేక్

మొదటి పేజి తురువాయి..

**ఫేస్ రికగ్నైజ్ సాఫ్ట్వేర్..** జిల్లాలోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల అటెండెన్స్ కోసం త్వరలో ప్రభుత్వం ఫేస్ రికగ్నైజ్ అనే కొత్త సాఫ్ట్వేర్ అమలు చేయడానికే ఏబీఏఎస్‌ను తీసివేసినట్లు తెలుస్తోంది. కాగా, పలుపాఠశాలలో ఇప్పటికే విద్యార్థుల ఖచ్చితమైన హాజరుకోసం ఫేస్ రికగ్నైజ్డ్ సాఫ్ట్వేర్ను ఉపయోగించి విద్యార్థుల డాటాను దాదాపు పూర్తిచేసినట్లు సమాచారం. ఇదే సాఫ్ట్వేర్‌తో ఉపాధ్యాయుల అటెండెన్స్‌ని కూడా ప్రభుత్వం సేకరించే పనిలో భాగంగా ఏబీఏఎస్ తొలగిస్తున్నట్లు తెలుస్తుంది. ఐతే కొత్త సాఫ్ట్వేర్ రాకముందే పాత పద్ధతికి స్వస్తిపలకడం పట్ల కొందరు ఉపాధ్యాయులు పెదవి విరవగా మరికొందరు ఇక బయోమెట్రిక్ భయం లేదన్న చర్చ జిల్లాలో జరిగింది.

# రాష్ట్రంలో 135 మందికి జీవిత ఖైదీ శిక్షలు

మొదటి పేజి తురువాయి..



జగిత్యాల న్యాయస్థానంలో హత్యలకు సంబంధించిన 10 కేసుల్లో 16 మందికి జీవిత ఖైదు పడేల ప్రత్యేక చర్యలు తీసుకున్న జిల్లా ఎస్పీని, అధికారులను అభినందించిన డిజిపి అంజనీ కుమార్. రాష్ట్రంలో క్రైమ్, ఫంక్షనల్ వర్టికల్స్, సైబర్ క్రైమ్‌లపై పోలీస్ కమీషనర్లు, ఎస్‌పిలతో డిజిపి అంజనీకుమార్ మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ పెండింగ్ కేసులు, క్రైమ్ ఎగినెస్ట్ ఉమెన్, ఎస్సీ ఎస్టీ గ్రేవ్ కేసులపై పోలీస్ అధికారులు తీసుకొన్న ప్రత్యేక చొరవతో పెండింగ్ కేసుల్లో పురోగతి సాధించారని అన్నారు. సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్షల నుండి తప్పించుకోలేరనే భావన నేరస్తులు కలిగించాలని సూచించారు. ఈ సంవత్సరం రాష్ట్రంలోని వివిధ న్యాయస్థానంలో 135 కేసుల్లో జీవిత ఖైదీలు విధించడం జరిగిందని తెలిపారు. గడిచిన 2022 సంవత్సరంలో జగిత్యాల జిల్లాలో హత్యలకు సంబంధించి ఒకే జీవితఖైదు విధించగా 2023 సంవత్సరం జిల్లా పోలీసులు తీసుకున్న ప్రత్యేక చర్యల వల్ల హత్యలకు సంబంధించి 10 కేసుల్లో 16 మందికి జీవిత ఖైదీపడేలా కృషి చేసిన జిల్లా ఎస్పీని అదేవిధంగా అధికారులను, సిబ్బందిని డిజిపి అభినందించడంతో పాటు ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో పనిచేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్, అదనపు ఎస్పీ ప్రభాకర్‌రావు, డిఎస్పీలు వెంకటస్వామి, రవీంధ్రకుమార్, రవీంధ్రరెడ్డి, సిసిఎస్, డిసిఆర్బీ, ఐటీకోర్ ఇన్స్పెక్టర్‌లు వెంకటేశ్వర్లు, రాజారెడ్డి, రఫీక్‌ఖాన్, సిఐ రమణమూర్తి, డిసిఆర్బీ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆస్పత్రిని తనిఖీ చేసిన వైద్య, ఆరోగ్య శాఖ కమీషనర్

మొదటి పేజి తురువాయి..

**కోరుట్ల, ప్రభాతవార్త:** పట్టణంలో నిర్మిస్తున్న వంద పడకల ఆస్పత్రిని, ఆస ్పత్రిలోని అని ్న వార్డులను వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు ఆదేశాల మేరకు వైద్య, ఆరోగ్య శాఖ కమీషనర్ అజయ్‌కుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రిని అన్ని వార్డులను కలియతిగిరి రోగుల బాగోగులు, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆస ్పత్రుల్లో అన్ని రకాల వైద్య సేవలు అందించడం జరుగుతుందని, ప్రభుత్వ ఆస్పత్రులకు వచ్చి చికిత్స లు చేయించుకోవాలన్నారు. కోరుట్ల ప్రభుత్వ ఆస్పత్రిలో ఏర్పాటు చేస్తున్న వంద పడకల ఆస్పత్రిలో త్వరితగతిన పనులు పూర్తి అయ్యాయని, వచ్చే నెలలో ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ వంద పడకల ఆస్పత్రికి కావాల్సి న వైద్యులను, సిబ్బందిని అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. ఈ ఆస్పత్రి ఏర్పడడం ద్వారా చాలా మంది రోగులకు మెరుగైన వైద్య సేవలు అందే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రోగ్రాం ఆఫీసర్ వాసుదేవ రెడ్డి, సుదక్షణ దేవి, సెక్షన్ అధికారి ఎండి. యూసుఫ్, ఆస్పత్రి సూపరెండెంట్ డాక్టర్ సునీతారాణి, డాక్టర్‌లు శ్రీనివాస్, జగదీశ్వర్, వేణుగోపాల్, ఇంతియాజ్ అలీ, శ్రవణ్‌కుమార్, వినోద్, లావణ్య, శ్రీలక్ష్మీ, నిలోఫర్ తదితరులు పాల్గొన్నారు.





## గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలి

మొదటి పేజి తురువాయి..



ఈనెల 27 రాత్రి నుండి 28వ తేదీ ఉదయం వరకు జరిగే నిమజ్జన కార్యక్రమం నిర్వహించే ప్రాంతంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. నిమజ్జనం సజావుగా జరగడంతో పాటు నిమజ్జనం తరువాత విగ్రహాలతో సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకునేల ప్రతి నిమ్జనం పాయింట్ వద్ద ఒక నోడల్ అధికారిని నియమించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపి సుబ్బారాయుడు, అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్, ఆర్‌డిఓ కె. మహేశ్వర్, డిపిఓ వీరబుచ్చయ్య, జిల్లా మత్స్యశాఖ అధికారి దేవేందర్, ఎసిపిలు కరుణాకర్‌రావు, నరేందర్, కొత్తపల్లి మున్సి పల్ చైర్ పర్స న్ రుద్రరాజు, మానకొండూర్ జడ్పీటీసీ శేఖర్ గౌడ్, మున్సి పల్ కమీషనర్ వేణుమాధవ్, పోలీస్, ఇరిగేషన్, మున్సి పల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలలో తెలంగాణ నెంబర్-1

**దివ్యాంగులకు రూ.4వేల పెన్షన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ**

**ప్రజా ఆశీర్వాద యాత్రలో మంత్రి కొప్పుల ఈశ్వర్**



**గొల్లపల్లి,ప్రభాతవార్త :** అభివృద్ధి, సంక్షేమ పథకాలలో దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం ఉన్నదని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా మంగళవారం మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రజలను పలకరిస్తూ, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు గొల్లపల్లి గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ తెలంగాణ వచ్చిన తర్వాత ధర్మపురి నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని, ముఖ్యమంత్రి కెసిఆర్ అనేక సంక్షేమ పథకాలు చేపట్టి ప్రజలకు లబ్దిచేకూరుస్తున్నారని, ఒంటరి మహిళలకు, బిడికార్మికులకు, వృద్దులకు, దివ్యాంగులకు ఫించన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనన్నారు. రైతుభీమా, రైతుబంధు, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, సిఎం రిలీఫ్‌ఫండ్, రుణమాఫీ, గృహలక్ష్మి, డబుల్‌బెడ్‌రూం, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, పల్లెప్రకృతి వనాలు, వైకుంఠదామాలు, హరితహారం, క్రీడా ప్రాంగణాలు, 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని, కాంగ్రెస్, బిజెపి మాటలు మోసపూరితమైనవని, వాటిని ప్రజలు నమ్మవద్దని, తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు తీసుకువెళ్తున్న బారాస ప్రభుత్వాన్ని మరొకసారి ఆశీర్వదించాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నక్క శంకరయ్య, గొల్లపల్లి ప్యాక్స్ చైర్మన్ రాజసుమన్‌రావు, చందోళి ప్యాక్స్ చైర్మన్ వెంకటమాధవరావు, వైస్ ఎంపిపి ఆవుల సత్యం, మార్కెట్ కమిటీ చైర్మన్ కాంపెల్లి హనుమండ్లు, వైస్ చైర్మన్ కనుకుంట్ల లింగారెడ్డి, ఉపసర్పంచ్ మారం శేఖర్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బొల్లెం రమేష్, పట్టణ అధ్యక్షులు పడాల జలేంధర్, బిఆర్ఎస్ పార్టీ కో ఆర్డినేటర్ బోయపోతు గంగాధర్, యూత్ అధ్యక్షులు చెవుల రవీంధర్, యూత్ కన్వీనర్ కిష్టంపేట రాంచందర్‌రెడ్డి, సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో విద్యార్థినులకు అస్వస్థత

మొదటి పేజి తురువాయి..

కలుషిత ఆహారం తిన్నారా..? విధ్యార్థినులు ఇంటికి వెళ్లేందుకు ప్రయత్నించారా..? దీన్ని గమనించిన ఉపాధ్యాయులు విద్యార్థులను పిలవడంతో అందులో ఇద్దరు భయానికి గురై ఒక్కసారిగా లోబిపి వల్ల కిందపడినట్లు తెలియవచ్చింది. విధ్యార్థినులను హుటాహుటిన నిర్వాహకులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇది ఫుడ్ పాయిజన్ కాదని వైద్యులు తేల్చారు. ఇందులో ఒక బాలికకు అప్పటికే ఆస్థమ ఉండడంతో పరిస్థితి తీవ్రంగా ఉందని, వరంగల్ ఎంజిఎంకు తరలించారు. దీంతో ఇటు తల్లిదండ్రులు, అటు ఉపాధ్యాయులు ఊపిరి పీల్చుకున్నారు. పాఠశాలలో ఎలాంటి ఫుడ్ పాయిజన్ జరగలేదని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు.



# రియల్ ఎస్టేట్ వ్యాపారి దారుణ హత్య

**- వేటకొడవళ్లతో దాడి చేసి హతమార్చిన నిందితులు**

గోదావరిఖని, ప్రభాతవార్త.




ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్ పరిధి కాజీపల్లి గ్రామానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి మేకల లింగయ్య (51)ని సోమవారం రాత్రి దారుణంగా హతమార్చారు. విషయం తెలుసు కున్న రామ గుండం సిఐ చంద్రశేఖర్ గౌడ్, ఎన్టీపీసీ ఎస్ఐ జీవన్ అక్కడికి చేరుకొని సంఘటన స్థలాన్ని పరిశీలించి, జాగిలాలతో నేరస్తుల ఆచూకీ కోసం చర్యలు చేపట్టారు. పథకం ప్రకారం ఐదుగురు వ్యక్తులు తన తండ్రిని హత మార్చారని అతని కూతురు సుప్రజ పోలీసులకు తెలిపింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. సోమవారం రాత్రి 8.30గంటల ప్రాంతంలో ఎన్టీపీసీ రింగ్ రోడ్డు సమీపంలోని కాజీపల్లి వద్ద మేకల లింగయ్య ఇంటి నుంచి అతని పెంపుడు కుక్కను తీసుకొని వాకింగ్‌కు బయటకి వెళ్లాడని, అతని సమీప బంధువులతో సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ వాకింగ్ చేసుకుంటూ ఇంటికి ఎదురుగా గల ఎన్టీపీసీ కాంపౌండ్ వాల్ వద్ద నుంచి వెళ్తుండగా, ఇదే అదును చూసి అతనిపై వేట కొడవళ్లతో తల, మెడపై దాడి చేయడంతో అతను అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని గోదావరిఖని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి, మంగళవారం ఉదయం పోస్టు మార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించామని తెలిపారు. లింగయ్య హత్యకు భూ తగాదాలే కారణం అని తెలుస్తోందనని, హత్యకు గురైన మేకల లింగయ్య కూతురు సుప్రజ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఐదుగురు వ్యక్తులు తన తండ్రిని పథకం ప్రకారం హత్య చేశారని, ఫిర్యాదు చేయడంతో వారిపై పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తుచేస్తున్నారు.

## వాడవాడల్లో కొలువుదీరిన గణనాథులు

**- రుద్రంగిలో గణనాథుడికి పూజలు చేస్తున్న భక్తులు**

రుద్రంగి, ప్రభాత వార్త:



రుద్రంగి మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజలు సోమవారం భక్తి శ్రద్ధలతో వినాయక చవితి పండుగను జరుపుకున్నారు. వాడవాడలా వినాయక మండపాల్లో గణనాథులను నెలకొల్పి వేద పండితులు మంత్రోచ్ఛరణలతో గణనాథులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కులసంఘాలు, యూత్ లు స్వచ్ఛంధ సంస్థల ఆధ్వర్యంలో నవరాత్రోత్సవాలను ప్రారంభించారు. మండపాల వద్ద ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాల అలంకరణలు ఆకర్షణీయంగా నిలిచాయి. రాత్రుల్లో వినాయక మండపాల వద్ద భక్తులు భజన కార్యక్రమాలు నిర్వహించారు. శాంతియుత వాతావరణంలో వినాయక చవితి పండుగను జరుపుకోవాలని ఎస్ఐ రాజేష్ వినాయక మండప నిర్వాహకులు సూచించారు.

## డా.బిఆర్.అంబేద్కర్ జీవితంపై కళారూపం నాటక ప్రదర్శన

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :





జగిత్యాల పట్టణ భాగ్యరాజ్ కళ్యాణమండపంలో తెలంగాణ రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ సమర్పణలో సంఘం శరణం గచ్ఛామి కార్యక్రమంలో భాగంగా డా.బిఆర్.అంబేద్కర్ జీవితం,ఆశయ సాధన,లక్ష్యాలపై కళారూపం నాటక ప్రదర్శన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి..

తిమ్మాపూర్,ప్రభాత

ఈనెల 10 న పర్లపల్లి – మొగిలిపాలెం గ్రామాల మధ్య జరిగిన రోడ్డు ప్రమాదంలో చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామానికి చెందిన దేశిని విజయ్(41) చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందారు. విజయ్ వీరగోని విజ్జగిరితో కలిసి ఈనెల 10న ద్విచక్రవాహనంపై ఓ శుభకార్యానికి వెళ్ళాడు.తిరిగి బొమ్మనపల్లి కి వెళ్తుండగా పర్లపల్లి మోగిలిపాలెం గ్రామాల మధ్య హనుమాన్ సాయి రైస్ మిల్ సమీపంలో రోడ్డుపై గుంతలో బైక్ అదుపుతప్పి కిందపడ్డాడు.గాయపడిన విజయ్‌ని కరీంనగర్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. విజయ్ భార్య దేశిని వరలక్ష్మీ ఇచ్చిన పిర్యాదు మేరకు బండిని అజాగ్రత్తగా నడిపి ప్రమాదమునకు కారణమైన వీరగోని విజ్జగిరిపై కేసు నమోదు చేసినట్లు ఎల్ఎండీ ఎస్సై ప్రమోద్ రెడ్డి తెలిపారు.

## తల్లి జ్ఞాపకార్థం తనయుడు బస్ షెల్టర్ ఏర్పాటు

వెల్గటూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కుమ్మరిపెల్లి గ్రామానికి చెందిన జక్కుల మల్లవ్వ గత 8 సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మరణించింది.ఈ మేరకు జక్కుల సుభాష్ (బిఎస్ఎఫ్ జవాన్) తన తల్లి జ్ఞాపకార్థం గ్రామ పరిధిలోని మెయిన్ రోడ్డు వద్ద ప్రయాణికుల సౌకర్యార్థం సుమారు లక్ష రూపాయలతో బస్ షెల్టర్ నిర్మించారు.తన తల్లి వర్థంతిని పురస్కరించుకొని బస్సు షెల్టర్‌ను గ్రామ సర్పంచ్ కొప్పుల విద్యాసాగర్ చేత సోమవారం ప్రారంభించారు.ఇంతకుముందు తల్లి జ్ఞాపకార్థం సమీపంలో ఉన్న కస్తూర్బా పాఠశాల విద్యార్థులకు సుమారు లక్ష రూపాయల విలువగల 300 ప్లేట్స్ పంపిణీ చేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు.ప్రతి సంవత్సరం తమ తల్లి జ్ఞాపకార్థం ఏదో ఒక సేవా కార్యక్రమాలను చేపడుతున్న సుభాష్‌ను గ్రామ ప్రజలు,యువజన సంఘ సభ్యులు,పలువురు అభినందిస్తున్నారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్ ముచ్చర్ల తిరుపతి,సుభాష్ అక్కా చెల్లెలు,బంధువులు పాల్గొన్నారు.

## ఘనంగా గణేష్ విగ్రహాల ప్రతిష్టాపన ప్రత్యేక పూజలు చేపట్టిన జివిఆర్

మానకొండూర్, ప్రభాతవార్త :

గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండలంలోని వివిధ గ్రామాలలో వాడవాడల్లో గణేష్ విగ్రహ ప్రతిష్టాపనను సోమవారం ఘనంగా చేపట్టారు. మండల కేంద్రంలోని గడిమహల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథునికి బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి.రామకృష్ణారావు ప్రత్యేక పూజలు చేపట్టారు. గణేష్ మండలపాల వద్ద భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## హత్య కేసులో పురోగతి

**- ఇద్దరు నిందితుల అరెస్ట్**

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపురం ఎల్లమ్మ ఆలయం వద్ద ఈ నెల 15వ తేదీన జరిగిన హత్య కేసులో పురోగతి లభించింది. సోమవారం రోజున ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఇందుకు సంబంధించి సబ్ డివిజనల్ అధికారి కార్యాలయంలో డీఎస్పీ నాగేంద్ర చారి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ మృతుడు చందనం శ్రీనివాస్‌ను హత్య చేసిన నిందితులను అరెస్ట్ చేసి జైలుకు పంపినట్లు తెలిపారు. మద్యం మత్తులో సంఘటన జరిగినట్లు పేర్కొన్నారు. మహారాష్ట్రకు చెందిన బబ్లూ జాఫర్ షేక్, జావీర్ జాఫర్ షేక్‌లు శ్రీనివాస్‌తో మద్యంతాగుతున్న సమయంలో గొడవ పడటంతో హత్య జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిఐ కరుణాకర్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

## లారీ, ఆటో ఢీ....ఒకరికి తీవ్ర గాయాలు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



మెట్‌పల్లిలో ప్రమాదవశాత్తు లారీ, ఆటో ఢీ కొన్న సంఘటనలో ఆటో డ్రైవర్‌కు తీవ్ర గాయాలైన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. పట్టణంలోని అర్బన్ కాలనీకి చెందిన మహ్మద్ గౌస్ కాలనీ నుండి పట్టణంలోని బస్ స్టాండ్‌కు వెళ్తుండగా జగిత్యాల నుండి నిజామాబాద్ వైపు వెళ్తున్న జిజె25యు9235 నంబర్ గల లారీ ముందు నుండి ప్రమాదవశాత్తు ఆటోను ఢీ కొట్టింది. సంఘటనలో ఆటో డ్రైవర్ ఆటోలో ఇరుక్కుపోవడంతో స్థానికులు అతి కష్టంతో బయటకు తీసి అంబులెన్స్‌లో పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ప్రథమ చికిత్స అందించారు. ఆటోలో డ్రైవర్‌కు రెండు కాళ్ళు విరిగి, తలకు బలమైన గాయం కావడంతో పరిస్థితి విషమంగా మారడంతో నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘటనపై స్థానిక పోలీసులు పరిశీలన జరుపుతున్నారు.

## గీత కార్మిక సంఘం నూతన కమిటిని సన్మానం చేసిన ఎగోలపు సదయ్య గౌడ్

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలం పొత్కపల్లి గ్రామంలో గీత పారిశ్రామిక సహకార సంఘం నూతన గీత కార్మిక సంఘం ఏర్పడగా వారిని గౌడ సంఘం నాయకులు ఎగోలపు కుమార్ గౌడ్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు ఎగోలపు సదయ్య గౌడ్ వారిని శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిరిసేటి శ్రీనివాస్ గౌడ్, మాచర్ల రమేష్ గౌడ్, నల్లగోని వెంకటేష్ గౌడ్, మాచర్ల సదానందం గౌడ్, మల్లయ్య గౌడ్, రవీందర్ గౌడ్, సిరిసేటి వీరస్వామి గౌడ్, రమేష్ గౌడ్, రవి గౌడ్, తిరుపతి గౌడ్, స్వామి గౌడ్, మాచర్ల రాజేశం గౌడ్, సాయిలు గౌడ్, శంకర్ గౌడ్, రాజకుమార్ గౌడ్, రెడ్డి ప్రభాకర్ గౌడ్, మాచర్ల శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

# పేద ప్రజలకు అన్నదానం చేయడంలో సంతోషం

**-ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు**

**-అన్నపూర్ణ క్యాంటీన్ ప్రారంభం**

కోరుట్ల, ప్రభాతవార్త

పేదల ప్రజలకు అన్నదానం చేయడంలో చాలా సంతోషం దాగి ఉందని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయం వద్ద రూ. 5కే భోజనం అన్నపూర్ణ క్యాంటీన్‌ను డాక్టర్ కల్వకుంట్ల సంజయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు ప్రారంభించారు. పట్టణంలోని లారీ అసోసియేషన్‌కు రూ. 6లక్షల 50వేల నిధుల మంజూరీ ప్రొసిడింగ్, పట్టణంలోని మినీ స్టేడియంలో దివ్యాంగులకు స్కూటీలు, ట్రై సైకిల్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ. 5కే రుచికరమైన భోజనం అందించే కార్యక్రమాన్ని ప్రారంభించామని, ఇది నిరంతరం కొనసాగుతుందన్నారు. నడువ లేని దివ్యాంగులకు ప్రభుత్వం నుండి ట్రైసైకిల్స్, స్కూటీలు మంజూరీ కాగా వాటిని అందించామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి అన్ని సంక్షేమ పథకాలు అన్ని వర్గాల ప్రజలకు అందుతున్నాయన్నారు. దేశంలోనే సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందు నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్యఅనిల్, వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, ఎంపీపీ తోట నారాయణ, జడ్పీటీసీ దారిశెట్టి లావణ్యరాజేష్, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు చీటి వెంకట్రావ్‌తో పాటూ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కాయితా వర్సెస్ కొండా

- **తారస్థాయికి చేరిన సర్పంచుల ఫోరం పంచాయతీ**
- **ఇరువైపులా మద్దతు దారులు వారే**
- **అధ్యక్ష పదవి ఎవరిని వరించునో**

సైదాపూర్, ప్రభాత వార్త:





సర్పంచుల ఫోరం మండల అధ్యక్ష పదవి కోసం ఆశావాహులు నువ్వానేనా అంటూ పావులు కలుపుతున్నారు. పూర్తిస్థాయి సర్పంచుల మద్దతు తనకే ఉందంటూ ఓ నాయకుడు, నాకే ఉందంటూ మరో నాయకుడు చెబుతూ ఎవరికి వారే ఫోరం అధ్యక్షుడిగా ప్రచారం చేసుకుంటున్నారు. ఇరువురికి అదే సర్పంచులు మద్దతు తెలపడంతో ఎవరు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులో అర్థం కానీ అయోమయ పరిస్థితి. మండలంలో నెలకొని ఉంది. సైదాపూర్ మండలంలో 26 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. గత నాలుగేళ్ళుగా సైదాపూర్ సర్పంచ్ చంద శ్రీనివాస్ ను సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా కొనసాగినప్పటికి గత వారం రోజుల క్రితం ఆయనను ఆ పదవి నుండి తొలగించారు. దీంతో అసలు పంచాయతీ మొదలైంది. సర్పంచుల ఫోరం అధ్య క్షునిగా నేనంటే నేనని మండలం లోని లస్మనపల్లి గ్రామ సర్పంచ్ కాయిత రాములు, వెన్కెపల్లి గ్రామ సర్పంచ్ కొండా గణేష్ లు ఎవరికి వారే సర్పంచు ఫోరం అధ్యక్షుడిగా చెప్పుకుం టున్నారు. నాకు మండలంలోని మెజార్టీ గ్రామ పంచాయతీల సర్పంచుల మద్దతు ఉందని కాయిత రాములు, కొండా గణేష్ లు సర్పంచులచే సంతకాలు పెట్టించుకుంటున్నారు. వెన్కెపల్లి గ్రామ సర్పంచ్ గణేష్ అధ్యక్షుని అని ప్రకటించడంతో పాటు పూర్తి కమిటిని నియమించినట్లు ప్రకటించారు. గణేష్ కు మద్దతు తెలిపిన కొంత మంది సభ్యులు మరునాడు రాములు కు మద్దతు తెలపడం పై మండల ప్రజలు అనేక అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. ఇలా ఎవరికి వారు తాము అధ్యక్షుడు అని ప్రకటించడం వల్ల మండలంలో బిఆర్ఎస్ పార్టీ పరువు రోడ్డున పడుతుందని కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్ చొరవ తీసుకుని ఈ సమస్యను త్వరగా పరిష్కరించాలని కార్యకర్తలు కోరుతున్నారు.

**- ఇరువైపులా వారే మద్దతు దారులు**

సర్పంచుల ఫోరం అధ్యక్ష పదవి కోసం పోటీపడుతున్న ఇద్దరు అభ్యర్థులకు వారే మద్దతు చెప్పడంతో విచిత్ర పరిస్థితి నెలకొంది. లక్ష్మన్నపల్లి గ్రామ సర్పంచ్ కాయిత రాములు కు మద్దతు తెలిపిన సభ్యులు వెన్కెపల్లి గ్రామ సర్పంచ్ గణేష్ కు మద్దతు తెలుపుతున్నారు. ఒకరోజు రాములుకు మద్దతు తెలిపితే మరో రోజు గణేష్ వైపు ఉంటూ అయోమయ పరిస్థితులకు బిఆర్ఎస్ సర్పంచులు తెరలేపుతున్నారు.

**- పార్టీని విచ్ఛిన్నం చేసేందుకే ఈ కుట్రలు : గొల్లపల్లి కనుకయ్య**

సైదాపూర్ మండలంలోని బిఆర్ఎస్ పార్టీని విచ్ఛిన్నం చేసేందుకే ఇలాంటి కుట్రలు చేస్తున్నారని గొల్లపల్లి కనుకయ్య అన్నారు. కొంత మంది నాయకుల కుట్రల వల్లే పార్టీని విచ్ఛిన్నం చేసేందుకు కొంత మంది అవకాశావాదులు కుట్రలు చేస్తూ పార్టీని రెండు వర్గాలుగా చీల్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికైనా మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు సంయమనం పాటించి ఎలాంటి కుట్రలకు తావు లేకుండా కలిసికట్టుగా పనిచేయాలని, రాబోయే ఎన్నికల్లో హుస్నాబాద్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీని గెలిపించే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని తెలిపారు.

## మండలంలో వైభవంగా వినాయక చవితి వేడుకలు

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండల కేంద్రంతో పాటు మండలంలోని 26 గ్రామాల్లో వాడవాడలా వినాయక చవితి వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా గణపతి ఉత్సవ నిర్వాహకులు గణపతులు డప్పుచప్పుళ్ళ మధ్య ఊరేగింపుగా తీసుకువచ్చి వందలాది మంది గ్రామస్తుల నడుమ పూజారులు వేద మంత్రోచ్ఛరణతో వినాయక విగ్రహాలను ప్రతిష్టించారు. భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, సర్పంచులు, ఎంపిటిసిలు, ఉప సర్పంచులు, ఉత్సవ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న అంగన్‌వాడీల సమ్మె

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మె 9వ రోజుకు చేరుకుంది. పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయం సమీపంలో సమ్మె చేపట్టగా, తెలంగాణ బహుజన గళం ప్రజా సేవా సమితి ఫౌండర్, చైర్మెన్ లింగంపల్లి సంపూర్ణ మద్దతు తెలిపారు. తన ఆట పాటలతో అంగన్‌వాడీ, ఆయాల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీల సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు అంగన్‌వాడీలకు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ లీడర్స్, టీచర్స్, హెల్పర్స్ పాల్గొన్నారు.

కోరుట్ల వార్త

## ఘనంగా వినాయక చవితి వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త:



పట్టణంలో సోమవారం వినాయక చవితి పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలు కుల, యువజన సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలో గణనాథులను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా మండపాల్లో శోభాయమానంగా ముస్తాబు చేశారు. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో, ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో కుల, యువజన సంఘాల సభ్యులతో పాటూ పలు పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## పవర్ లిఫ్టింగ్‌లో రాణిస్తున్న కోరుట్ల యువకులు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



హైదరాబాద్ నగరంలో సెప్టెంబర్ 16, 17వ తేదీల్లో వరల్డ్ పవర్ లిఫ్టింగ్ కాంగ్రెస్ ద్వారా పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో రాష్ట్ర స్థాయి జూనియర్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో కోరుట్లకు చెందిన ఠాకూర్ పృథ్వీరాజ్ సింగ్ 67.5కేజీ కేటగిరిలో బెంచ్ ప్రెస్‌లో స్వర్ణ పతకం గెలువగా, గోరు సాయి చైతన్య 82.2కేటగిరి బెంచ్ ప్రెస్‌లో స్వర్ణ పతకం సాధించారు. స్వర్ణ పతకాలు సాధించిన యువకులను పలువురు అభినందించారు.

## ఎమ్మెల్సీ కవిత చిత్రపటానికి పాలాభిషేకం

కథలాపూర్, ప్రభాతవార్త



మండల కేంద్రంలో మండల ఎంపీపీ జవ్వాజి రేవతిగణేష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కవిత చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల హక్కుల కోసం 33శాతం రిజర్వేషన్ కోసం ఎమ్మెల్సీ కవిత చేసిన పోరాటం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఎత్తిన పిడికిలి యావత్తు దేశ మహిళలకు వరం కాబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిరికొండ ఎంపీటీసీ దొప్పల హైమవతి, మండల బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు గోదావరి, నాయకురాళ్లు స్వప్న, గంగులో పాటూ పలువురు మహిళలు పాల్గొన్నారు.

# మహిళ బిల్లు ఆమోదంతో ప్రధానిమోడీ చిత్రపటానికి పాలాభిషేకం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహాశీల్ చౌరస్తాలో మంగళవారం కేంద్ర క్యాబినేట్‌లో మహిళా బిల్లు ఆమోదంతో ప్రదానిమోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్న భారత్ సురక్ష సమితి నాయకులు. మాజీ కౌన్సిలర్ అరవ లక్ష్మి,ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కాశీనాథం మాట్లాడుతూ దేశంలోనే మొదటి పౌరురాలు మహిళకి ఇచ్చి గొప్ప మహిళా స్ఫూర్తిని నిలుపుకున్నటువంటి నాయకుడు మోడీ అని చెప్పారు. కేంద్ర కేబినేట్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందిన సందర్భంగా కరీంనగర్ జిల్లా బిజెపి పార్టీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. మహిళలకు తగిన గుర్తింపు వచ్చిందని,మహిళా రిజర్వేషన్ ప్రధానిమోడీతోనే సాధ్యం అవుతుందని,మహిళలు రాజకీయంగా ఇంకా ఎదుగుతారని కరీంనగర్ మహిళా మోర్చా అధ్యక్షురాలు జయశ్రీ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యాక్షులు బిజెపి సీనియర్ నాయకులు ఎసిఎస్ రాజు,మాజీ కౌన్సిలర్ అరవ లక్ష్మి,జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కాశీనాథం,జిల్లా ఉపాధ్యాక్షులు వేముల పోచమల్లు,సింగం గంగాధర్,నరేంధుల శ్రీనివాస్,శీల గంగారాం,వనమాల సత్యనారాయణ,మహేష్,సంపత్‌రావు,కొలుగూరి ప్రసాద్ రావు,గాదాసు భూమయ్య,కొత్తకొండ బాలయ్య, వేముల దేవరాజం,బండారి మల్లికార్జున్,బోగ దేవయ్య,మాడిశెట్టిసూర్యప్రకాష్,జిట్టవేణి అరుణ్, గణపతి,నరేంధర్,రాజ్,మామిడాల రాములు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# నీటి సౌకర్యం కల్పించాలని... ఖాళీ బిందెలతో మహిళల ధర్నా-రాస్తారోకో

గంభీరావుపేట, ప్రభాతవార్త:




నీటి సౌకర్యం కల్పించాలని కోరుతూ గంభీరావుపేట మండలం ముస్తాఫనగర్ గ్రామ మహిళలు మంగళవారం రోడ్డెక్కారు. ఖాళీ బిందెలతో ధర్నా-రాస్తారోకో నిర్వహించారు. గ్రామంలో ఉన్న బోర్లు చెడిపోయి మిషన్ భగిరధ నీళ్లు కూడా రావడంలేదని మహిళలు ఆవేదన వ్యక్తంచేశారు. మూడు రోజులుగా మిషన్ భగిరధ నీళ్లు రావడంలేదని పలుమార్లు విన్నవించిన పాలకవర్గం తమకేమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని మహిళలు మండిపడ్డారు. మిషిన్ భగిరధ పైప్‌లైన్ తమకు వద్దు పాత పైప్‌లైన్ ద్వారానే నీటిని సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. నీటి సౌకర్యంతో పాటు గ్రామంలోని సమస్య లు పరిష్కరించాలని మహిళలు రోడ్డుపై భీష్మించి కూర్చున్నారు. విషయం తెలుసుకున్న ఎంపీడీఓ శ్రీనివాస్ స్థానిక పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మహిళలను శాంతింపచేశారు. నీటి సౌకర్యం కల్పించేందుకు తగిన చర్యలు తీసుకుంటానని ఎంపీడీఓ హామి ఇవ్వడంతో మహిళలు శాంతించి ఆందోళన విరమించారు. కార్యక్రమంలో పలువురు మహిళలు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకై మట్టి విగ్రహాలనే పూజిద్దాం

### -రాఘవపట్నం రాజీవ్ యూత్ సభ్యులు

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామంలో రాజీవ్‌యూత్ సభ్యులు వినాయక చవితి సందర్భంగా పర్యావరణ పరిరక్షణకై మట్టి వినాయక విగ్రహాలనే పూజిద్దాం అని బంకమట్టితో తయారుచేసిన వినాయక విగ్రహాన్ని సోమవారం ప్రతిష్టించి పూజారి మంత్రోచ్చరణల మధ్య పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ యూత్ సభ్యులు మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్‌తో తయారు చేసిన విగ్రహాల ద్వారా పర్యావరణం కాలుష్యం అవుతుందని,వాటి ద్వారా అనేక చర్మవ్యాధులు,దీర్ఘకాలిక వ్యాధులు వస్తాయని,ఆ నిమజ్జనం చేసిన నీటిని త్రాగే పశువులకు కూడా హానీ కలుగుతుందని,కావున మట్టి విగ్రహాలనే పూజిద్దామని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ యూత్ సభ్యులు పాల్గొన్నారు. మట్టి విగ్రహ దాత బుర్ర రాజవ్వ-దేవేంధర్‌గౌడ్ దంపతులు,వారి కుమారులు లత-దశగౌడ్, దిలీప్‌గౌడ్, మనవడు అఖిల్‌గౌడ్,మనవరాలు ఆరాధ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎడ్ల శ్రీనివాస్ మాతృమూర్తికి నివాళులు

కరీంనగర్ రూరల్ ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా పరిషత్ మాజీ సభ్యుడు ఎడ్ల శ్రీనివాస్ మాతృమూర్తి సీతారాంపూర్ మాజీ సర్పంచ్ ఎడ్ల భాగ్యమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో మంగళవారం రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ సర్దార్ రవీందర్ సింగ్, కరీంనగర్ ఎంపీపీ వాసాల రమేష్ భాగ్యమ్మ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్, దండబోయిన రాము తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి క్రీడలకు ఎంపికైన లక్ష్మీపూర్ విద్యార్థులు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జిల్లాస్థాయిలో నిర్వహించే పాఠశాలల క్రీడా పోటీలకు లక్ష్మీపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మద్దెల సరోజన పేర్కొన్నారు. మంగళవారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో జగిత్యాల జిల్లా కేంద్రంలో ఈనెల 20 నుంచి వారం రోజులపాటు జరగబోయే కబడ్డీ,కోకో,వాలీబాల్ సీనియర్,జూనియర్ విభాగాలలో 10 మంది విద్యార్థిని,విద్యార్థులు ఎంపికైనట్లు పేర్కొన్నారు. లక్ష్మీపూర్ విద్యార్థులు జిల్లాస్థాయి క్రీడలకు ఎంపిక కావడంతో ఎంఈవో గాయత్రితోపాటు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

గంభీరావుపేట, ప్రభాతవార్త:



సైబర్ నేరాలపై గంభీరావుపేట మండలం దమ్మన్నపేట మాడల్ పాఠశాల విద్యార్థులకు మంగళవారం అవగాహన కల్పించారు. సైబర్ నేరాల భారిన పడకుండా తీసుకోవల్సిన పలు జాగ్రత్తలపై షిటీం ఎస్సై అంజయ్య విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. సైబర్ నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రమేష్‌లతో పాటు షిటీం సభ్యులు, ఉపాధ్యాయ బృందంతో పాటు విద్యార్థీని, విద్యార్థులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త



## శ్రీ లక్ష్మి గణేష్ మందిరంలో వినాయక చవితి ఉత్సవాలు

జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ లక్ష్మి గణేష్ మందిరంలో వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఉదయాన్నే 6 గంటల నుండి స్వాములు గణేశ దీక్షా తీసుకోవడం జరిగింది. గణేశ దీక్ష పరులకు ఆలయ పూజారిచే విషు ఆధ్వర్యంలో మాలధారణ అఖండ దీపారాధన,శ్రీ విఘ్నేశ్వర పూజ,పుణ్యాహవాచనం,కలశస్థాపన,శ్రీమాన్ నంబి వేణుగోపాల చార్య కౌశికచే సాయంత్రం సమయంలో శమంతకోపాఖ్యానం,నీరాజన మంత్ర పుష్పం,తదనంతరం తీర్థ ప్రసాద వితరణ జరిగింది.

## ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపిన నాయిబ్రాహ్మణ సంఘ నాయకులు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల నాయి బ్రాహ్మణ సేవా సంఘం అభివృద్ధి పనుల నిమిత్తం ఎమ్మెల్యే నిధుల నుండి రూ.10 లక్షలు మంజూరు కాగా జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపిన జగిత్యాల పట్టణ నాయి బ్రాహ్మణ సంఘం కార్యవర్గ సభ్యులు. ఈ కార్యక్రమంలో నాయిబ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు రాచర్ల అజయ్,ప్రధానకార్యదర్శి గంగిపెల్లి వేణుమాధవ్,ఉపాధ్యాక్షులు పెండెం గంగారాం,సహాయ కార్యదర్శి ముడపెల్లి మధుసూధన్,కోశాదికారి రాచమల్ల శ్రీనివాస్,రాష్ట్ర నాయకులు మనాల కిషన్,కుల సభ్యులు కోరుట్ల గంగరాజం,గంగమల్లు,గంగిపెల్లి శేఖర్,రాచర్ల శంకర్,చిట్యాల కిష్టయ్య, గంగిపెల్లి గణేష్,పెండెం రవికుమార్,ముడపెల్లి అంజయ్య, ముడపెల్లి లక్ష్మణ్,పెండెం గంగాధర్,కొమురవెల్లి భూపతి,గంగిపెల్లి గంగాధర్,పెండెం గంగాధర్,గంగిపెల్లి పవన్‌కుమార్,గంగిపెల్లి జనార్ధన్, రాచర్ల శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ ఉద్యోగులకు నక్క విజయ్‌కుమార్ సంఘీభావం

వెల్గటూర్,ప్రభాతవార్త :



అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ పిలుపు మేరకు వెల్గటూర్ మండల కేంద్రంలోని తహాశీల్దార్ కార్యాలయం వద్ద నిరవధిక సమ్మె చేపట్టిన అంగన్వాడీ టీచర్లకు మంగళవారం బిఎస్పీ పార్టీ ధర్మపురి నియోజకవర్గ ఇంచార్జీ నక్క విజయ్‌కుమార్ సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత 9 రోజుల నుండి అంగన్వాడీ ఉద్యోగులు విధులు మానేసి న్యాయమైన డిమాండ్లతో నిరవధిక సమ్మె చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోకుండా కాలయాపన చేస్తుందని,వారి పనికి తగ్గ వేతనం అందించాలన్నారు. 26 వేల కనీసం వేతనం,60 సంవత్సరాల తర్వాత రిటైర్‌మెంట్,ఉద్యోగ భద్రత,ప్రమాదభీమా, తదితర న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని,లేకపోతే బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున అంగన్వాడీలతో అసెంబ్లీ ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. వెల్గటూర్ మండల అధ్యక్షులు బచ్చల స్వామి, గొల్లపల్లి మండల అధ్యక్షులు కల్లెపల్లి తిరుపతి,నాయకులు చెన్న శ్రీనివాస్,బచ్చల శైలేంధర్,సంగెపు శేఖర్,సోషల్‌మీడియా ఇంచార్జీ బచ్చల తదితరులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో క్లీన్ అండ్ గ్రీన్

మెట్‌పల్లి రూరల్ – ప్రభాతవార్త :

స్వచ్ఛతా సేవా కార్యక్రమంలో మెట్‌పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం రోజున స్థానిక కళాశల జాతీయసేవా పథకం విభాగం ఆధ్వర్యంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం మంగళవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.బూర్ల చంద్రశేఖర్‌రావు,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కె.వెంకయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా గడ్డ పారల సాయంతో కళాశాల ఆవరణలో గల చెత్త చెదారంను తొలగించారు. గాంధీ జయంతిని పురష్కరించుకుని గ్రామాల్లో పరిశుభ్రత ఉంటే ప్రజలు అన్ని రంగాల్లో రాణిస్తారాన్న లక్ష్యంతో ఈ కార్యక్రమంను చేపట్టాలని ఉన్నతాధికారులు ఆదేశించడంతో కార్యక్రమంను నిర్వహించారు. ఈ మేరకు ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాల ప్రాంగణం చెత్త చెదారంతో నిల్వ ఉందని, శాతావహన యూనివర్సిటి కో ఆర్డినేటర్ శ్రీవాణి ఆదేశాల మేరకు కళశాల ప్రాంగణంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంను నిర్వహించినట్లు తెలిపారు. ఇట్టి కార్యక్రమంను చేపట్టడంతో కళాశాల ప్రాంగణ మంతా పరిశుభ్రతకు నిలయంగా మారిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో




ఉపాధ్యాయులు బిల్ల రాజేంధర్, మనోజ్‌కుమార్, మధుబాబు, గట్టయ్య, దోస గణేష్, అన్వేష్, లక్ష్మి నారాయణ, మునీర్ లింగం, భూలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణ క్యాంటీన్‌ను ప్రారంభించిన డా.కల్వకుంట్ల సంజయ్

మెట్‌పల్లి – ప్రభాతవార్త :



పట్టణంలోని వెల్లుల్ల రోడ్‌లో కోరుట్ల నియోజవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి డా.కల్వకుంట్ల సంజయ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నపూర్ణ క్యాంటీన్‌ను ఎమ్మెల్యే దంపతులు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు–సరోజన దంప తులు మంగళ వారం ప్రారంభించారు. ఈమేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్నపూర్ణ క్యాంటీన్ ద్వారా పేద ప్రజలకు రూ.5లకే కడుపు నిండా తినేందుకు తనయుడు డా.సంజయ్ ఇస్కాన్ టెంపుల్ వారితో కలిసి 30పై చిలుక రూపాయాలతో ఈ భోజన సౌకర్యం స్వంతంగా ఏర్పాటు చేసి రూ.25లు కలిపి పేద వారికి అండగా నిలిచారాని తెలిపారు. పేద ప్రజలకు కడుపు నిండా అన్నం పెట్టాలని ఉద్దేశ్యంతో క్యాంటీన్ సౌకర్యం ఏర్పాటు చేశారాని ప్రతిరోజు 350 మందికి ఈ అన్నపూర్ణ క్యాంటీన్ సౌకర్యం అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ, వైస్‌చైర్మెన్ చంద్రశేఖర్‌రావు, డా.కల్వకుంట్ల సంజయ్, కమీషనర్ జగదీశ్వం గౌడ్, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## ఓటర్ అవగాహనపై విద్యార్థుల ర్యాలీ

ఇబ్రహీంపట్నం – ప్రభాతవార్త :




ఓటరు నమోదు చివరి రోజుల్లో భాగంగా మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ విద్యార్థులు మంగళవారం ఓటర్ అవగాహనపై గ్రామంలో ర్యాలీ నిర్వహించి ఓటరు నమోదుపై అవగాహన కల్పించారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ సమర్థవంతమైన నాయకుడిని ఎన్నుకోవడానికి ఓటు ఒక వజ్రాయుదం లాంటిందని, అలాంటి ఓటు విలువని ప్రతి ఒక్కరు తెలుసుకుని ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గూడ రాంరెడ్డి, విండో చైర్మెన్ బద్దం గోపి, ప్రిన్సిపాల్ దాసరి నవీన్, నాయకులు నేమూరి సత్యనారాయణ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఐకెపి విఓఎ జిల్లా అధ్యక్షురాలిగా సరిత

మెట్‌పల్లి – ప్రభాతవార్త :

మల్లాపూర్ మండలంలోని ఐకెపి విఓఎ యూనియన్ జిల్లా అధ్యక్షుడు తిరుపతి ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ ఎన్నికలు జరగగా నూతన మండల అధ్యక్షురాలిగా ఇందుర్తి సరిత మరోమారు ఏకగ్రీవంగా ఎన్నికైంది. కాగ ప్రధాన కార్యదర్శిగా రాజు, కోశాధికారిగా సత్యగంగు, ఉపాధ్యక్షుడిగా లావణ్య, సహాయ కార్యదర్శిగా ఎన్నుకయ్యారు. ఈ కార్యక్రమంలో సభ్యులు కృష్ణవేణి, గంగజల, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## మల్యాలలో ఆకట్టుకుంటున్న గణనాథులు

మల్యాల, ప్రభాత వార్త:



వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా మల్యాలలో అనేక మండపాల వద్ద భక్తులు విభిన్న రీతిలో వినాయక ప్రతిమలను ప్రతిష్టించారు. మల్యాలలోని సాయి శ్రీనివాస విద్యాలయంలో లంభోధరుడు విద్యార్థిగా మారగా, గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండలంలో గీత కార్మికులతో కలిసి తాటిచెట్టు ఎక్కుతున్నట్లుగా వినాయకుడిని అద్భుతంగా రూపొందించారు. వినాయక విగ్రహాలతో భారీ ఎత్తున భక్తులు సాంస్కృతిక కార్యక్రమాలు మేళతాళాలతో ఊరేగింపుగా తీసుకెళ్ళి మండపాలు వద్ద ప్రతిష్టించారు. అంతేకాకుండా వినాయక చవితి ఉత్సవాలు సంద్భంగా మట్టి విగ్రహాలను పలువురు పంపిణీ చేశారు.

## మట్టి గణపతి ప్రతిమల ఉచిత పంపిణీ

రామగిరి–ప్రభాతవార్త



గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కనించుకొని మండలంలోని నాగేపల్లిలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్ ఆద్వర్యంలో మట్టి గణపతి ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేశారు.హిందువులు ఆదిదేవునిగా నవరాత్రులలో గణపతి ప్రతిమలను ఇంట్లో కొలువుంచుకొని పూజలు నిర్వహిస్తారు.అందులో భాగంగా పర్యావరణ పరిరక్షణను దృష్టిలో పెట్టుకోని గ్రామస్తులకు మట్టి గణపతి ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేసి తనవంతు సహకారం అందించారు.ఈ కార్యక్రమంలో నాయకులు కుమార్ యాదవ్,పాశం ఓదెలు,కొండవేన సుధాకర్,వేగోళపు శ్రీనివాస్,కొండవేన ప్రభాకర్,గద్దల శంకర్,రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకులనే పూజించాలి

**-ఆర్జీ3,ఏపిఏ జిఎం లు**

రామగిరి–ప్రభాతవార్త



పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను పూజించాలని జిఎం ఆర్జీ3 ఎన్.సుధాకర్ రావు,ఏపిఏ జిఎం కే.వెంకటేశ్వర్లు అన్నారు.సోమవారం సెంటినరీకాలనీ లోని రాణి రుద్రమాదేవి క్రీడా ప్రాంగణము ముందు జరిగిన కార్యక్రమంలో మట్టి వినాయక ప్రతిమలను ఆర్జీ3,ఏపిఏ జిఎం లు ముఖ్య అతిథులుగా పాల్గోని కాలనీ వాసులకు ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్,కృత్రిమ రంగులతో చేసిన విగ్రహాలు వాడడం వలన భూమి,నీరు కలుషితమవుతున్నాయని అన్నారు.పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను పూజించాలని,అందుకు సింగరేణి సంస్థ ప్రతి సంవత్సరం ఉచితంగా మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు,ఉద్యోగులు, కాలనీ వాసులు పాల్గోన్నారు.

# మెట్‌పల్లి వార్త



## ఎంబిబిఎస్ సాధించిన విద్యార్థులకు ఘన సన్మానం

మెట్‌పల్లి రూరల్ – ప్రభాతవార్త :



మండలంలోని వెల్లుల్ల గ్రామంలో గ్రామాభివృద్ధి కమిటి ఆధ్వర్యంలో ఎంబిబిఎస్ మెడిసిన్‌లో సీటు సాధించిన ఉత్కమ్ అభిచందన, ద్యావతి చంద్రప్రకాష్‌లను మంగళవారం ఘనంగా సన్మానించారు. డాక్టర్ వృత్తి శిక్షణ పూర్తి చేసి గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందించి మంచి పేరు సంపాదించాలని విడిసి సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో విడిసి చైర్మెన్ తోగిటి అంజయ్య, సభ్యులు రాజరెడ్డి, ముంజయ్య, రాజేష్, శానయ్య, సందీప్, మారుతి, ప్రసాద్, వెంకటరెడ్డి, గంగారెడ్డి, భూమేష్, సురేంధర్, శేఖర్, రాజేశ్వర్ పోచయ్య, శాంతయ్య, మహేంధర్, తదితరులు పాల్గొన్నారు.

## పండ్ల తోటల సాగుపై రైతులు దృష్టి సారించాలి

ఇబ్రహీంపట్నం – ప్రభాతవార్త :

పండ్ల తోటల సాగుపై రైతులు దృష్టి సారించాలని కోరుట్ల ఉద్యావన అధికారి శ్యాం ప్రసాద్ తెలిపారు. మండలంలోని గోధూర్ గ్రామంలో కోటగిరి మురళి పండ్ల తోట సాగుకు దరఖాస్తు చేసుకోగా మంగళవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, ఉద్యావన శాఖ సమన్వయంతో చిన్న సన్నకారు రైతులకు ఉపాధి కల్పించేందుకు ఉపాది కల్పించేందుకు పండ్ల తోటల పెంపకాన్ని ప్రోత్సాహిస్తున న్నట్లు తెలిపారు. అలాగే డ్రిప్‌పై రాయతీ కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిల్డ్ అసిసె ంట్ వంశీ, పంచాయితీ కార్యదర్శి రాజన్న, ఇరిగేషన్ ప్రతినిధి చిర్ర సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్లలో బిజెపి జెండా ఎగుర వేస్తాం

**-మాజీ జడ్పిటిసి ఆకుల లింగారెడ్డి**

మెట్‌పల్లి అర్బన్ – ప్రభాతవార్త :



మెట్‌పల్లి మాజీ జడ్పిటిసి ఆకుల లింగారెడ్డి బిజెపి పార్టీలో చేరిన తర్వాత మొట్ట మొదటి సారిగా గౌ॥ఎన్నికల కమిటి చైర్మెన్, ఎమ్మెలే ్య హుజురాబాద్ ఈటెల రాజేంధర్‌ను ఆయన నివాసం శామీర్‌పేటలో మర్యాద పూర్వకంగా సోమ వారం కలిసి మర్యాద పూర్వకంగా వినాయక చవి తి శుభాకాంక్షలు తెలియ జేశారు. అలాగే ఈటెల రాజేం ధర్‌కు నియోజక వర్గం, పార్టీకి సంబంధించిన పలు విష యాలు గురించి అడిగి తెలుసు కున్నారు. రాబోయే శాసన సభ ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వం రావడం ఖాయమని అందుకు కార్యకర్తలు, ప్రజలు సంశీద్దంగా ఉన్నట్లు తెలిపినట్లు పేర్కొన్నారు.

### పారిశుద్ధ్య పనులపై పట్టించేది

# పట్టించుకోని పాలకవర్గం నిరసన తెలిపిన వార్డ్ మెంబర్లు



**జూలపల్లి, ప్రభాతవార్త :**
పారిశుద్ధ్య పనులపై పట్టింపేది, ఈ మేరకు మంగళవారం రోజున జూలపల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ పరిధిలో గత కొద్ది రోజులుగా శానిటేషన్ పనులు సరిగా జరగడం లేదు. మురికి కాలువల పక్కన విపరీతమైన గడ్డి పెరిగి ఉంది. గ్రామంలో, ఎస్సీ, బీసీ కాలనీలో రోడ్లకు ఇరువైపులా పిచ్చి మొక్కలు, గడ్డి విపరీతంగా పెరిగి ప్రజలు అనారోగ్య బారిన పడుతున్నారు. గ్రామంలో దోమల నివారణ చర్యలు తీసుకోకపోవడం వలన దోమలు విపరీతంగా వృద్ధి చెందుతున్నాయి. గ్రామపంచా యతీలో ఫాగింగ్ మిషన్ ఉన్న దానిని ఉపయోగించకపోవడం విడ్డురం, గ్రామంలోని మంచి నీటి బావులలో బ్లీచింగ్ పౌడర్ వేయనందున ప్రజలు ఆ నీటిని ఉపయోగించి అనారోగ్య బారిన పడుతున్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయం స్టోర్ రూమ్‌లో బ్లీచింగ్ పౌడర్ లేదు. అభివృద్ధి పనులకి తీర్మానాలు చేసుకోవడం తప్ప గ్రామంలో అభివృద్ధి పనులు గ్రామంలో జరగడం లేదు. దీని ద్వారా గ్రామంలో ప్రతి ఇంటికి విష జ్వరాలు ప్రజలుతున్న పట్టించుకోని సర్పంచ్, ఉపసర్పంచ్‌ల నిర్లక్ష్యంతో పేరుకు పోయిన సమస్యలు, అభివృద్ధి కుంటు పండి పోయింది. సర్పంచ్, ఉపసర్పంచ్ ల బాధ్యత రాహిత్యంతో పారిశుద్ధ్యం పనులు చేయించక దోమలు విజృంభిస్తున్నాయి. దీని వల్ల ప్రజలకు విష జ్వరాలు ప్రజబలుతున్నాయని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు పొలగాని సతీష్, ముహమ్మద్ అంకూస్, మేర శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో కొలువుతీరిన గణనాథులు



**కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :**
కాల్వశ్రీరాంపూర్ మండలంలోని ఆయా గ్రామాలలో ఉన్న ప్రథమ కూడలి వద్ద గణనాథుని విగ్రహాలను సోమవారం మండపాలలో ప్రతిష్టించారు. నిర్వాహకులు విద్యుత్ దీపాలతో గణనాథులను శోభయామానంగా అలంకరించారు. గణనాథుని స్త్రీలు శ్రద్ధతో పూజించారు. తమ పిల్లాపాపలను మాంగల్యాన్ని పంటలను చల్లగా చూడాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం మండల అధ్యక్షుడు సంపత్ యాదవ్, జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డిలు గణనాథులను దర్శించు కున్నారు. మంగళవారం ఆయా గ్రామాల్లోని మండపాలలో భజన కార్యక్రమాలను చేశారు.

## విధుల్లో చేరిన ప్రధానోపాధ్యాయులు



**ఎలిగేడు, ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేపట్టిన బదిలీల్లో ఎలి గేడు, ధూళికట్ట, సుల్తాన్‌పూర్ జెడ్పిహెచ్చ ఎస్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బదిలీ కావడంతో ఎలిగేడు జెడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడిగా దేవేందర్రావు, సుల్తాన్‌పూర్ జెడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడిగా నరేంద్రచారి, ధూళికట్ట జెడ్పిహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా సదయ్యలు మంగళవారం విధుల్లోకి చేరారు. నూతనంగా ఎలిగేడు ప్రధా నోపాధ్యాయుడిగా చార్జి తీసుకున్న దేవేందర్రావును ఎలిగేడు మండల పిఆర్టి ఆధ్వర్యంలో అధ్యక్షుడు బొల్లం ప్రవీణ్‌తో పాటు ఉపాధ్యాయులు శాలువాలతో సన్మానించారు.

## పర్యావరణ పరిరక్షణ మనందరి భాద్యత

### 200 మట్టి గణపతి ప్రతిమలు ఉచిత పంపిణీ చేసిన -ఎంపిటీసి కొప్పుల గణపతి



**రామగిరి-ప్రభాతవార్త**
రామగిరి మండలంలో గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సెంటినరీకాలనీలో యూత్ కాంగ్రేస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, పన్నూరు ఎంపిటీసి2 కొప్పుల గణపతి ఆద్వర్యంలో 200 మట్టి గణపతి ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ హిందువులు ప్రతి ఏటా జరుపుకునే పండగలలో గణపతి నవరాత్రి ఉత్సవాలకు ప్రత్యేకత ఉందని, నవరాత్రులు నిష్టతో ఉపవాసాలు ఉండి, రోజుకో విధంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని అన్నారు, దీనిలో భాగంగా పర్యావరణ పరిరక్షణను కాపాడటం తనవంతు భాద్యతగా పెట్టుకోని పరిసర ప్రాంత ప్రజలకు 200 మట్టి గణపతి ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ నాయకులు బండారి సదానందం, కొలిపాక సారయ్య, కండె పోషం, శ్రావణ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లె దావఖానాలతో అందుబాటులో వైద్యం

### జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :**
పల్లె దవాఖానలు ఏర్పాటుతో ప్రతి ఒక్కరికీ అందుబాటులో వైద్యం పొందవచ్చునని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల రూరల్ మండలం తాటిపల్లి గ్రామంలో పల్లె దవాఖాన ఏర్పాటు కోసం మంగళవారం గ్రామ నాయకులతో కలిసి స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించడం కోసం సిఎం కెసిఆర్ నాయకత్వంలో బస్తీ దవాఖాన, పల్లె దవాఖానలను ఏర్పాటు చేయడం ద్వారా ప్రభుత్వం పేద ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు వారి ఇంటి వద్దకే అందించే ప్రయత్నం చేస్తుందని, దవాఖానల ఏర్పాటుతో పేద మధ్య తరగతి ప్రజలకు నాణ్యమైన వైద్యంతోపాటుగా ఆర్థిక భారం కూడా తగ్గుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్య, వైద్యం, వ్యవసాయం, విద్యుత్, ఐటీ రంగాల్లో దేశంలోనే అగ్ర భాగాన తెలంగాణ ఉందని అన్నారు. గ్రామానికి చెందిన ఆంజనేయ చారి కూతురు ధరణి ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే. వెంట నాడెం రత్నమాల శంకర్, బక్కశెట్టి ఆంజనేయులు, పాయికారి సురేష్, ఎంబారి మహేష్, కిష్ట నారాయణ, అబ్దుల్లా, అభి, తిప్పని శ్రీనివాస్, బక్కశెట్టి నర్సక్క, అక్షయ్, విజయ్, నాయకులు తదితరులు ఉన్నారు.

## రాజన్న సిరిసిల్ల వార్త

## కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ కార్డు అవిష్కరణ



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త**
కాంగ్రెస్ పార్టీ అరు గ్యారంటి కార్డును డిసిసి అధ్యక్షుడు అది శ్రీనివాస్ అద్వర్యంలో జార్ఖండ్ మాజి పిసిసి అధ్యక్షుడు ప్రితం సింగ్ అవిష్కరించారు. ఈ సందర్బంగా మాజి అధ్యక్షుడు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభయహస్తం అరు గ్యారంటి కార్డులతో ప్రజలో తీసుకెళ్లి వివరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఇంచార్జి కేకే మహేందర్, పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, మాజి జిల్లా అధ్యక్షుడు నాగుల సత్యనారయణ, సంగీతం శ్రీనివాస్, సూర దేవరాజ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుల నియమకం

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త**
రాజన్న సిరిసిల్ల జిల్లలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులను నియమించినట్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడ బ్లాక్ అధ్యక్షులు వెంకటస్వామి, అజీమ్, సిరిసిల్ల బ్లాక్ అధ్యక్షులు సూర దేవరాజ్, దోమ్మటి నర్సయ్యను తెలంగాణ ప్రదేశ్ బ్లాక్ అధ్యక్షుడు నియమించినట్లు తెలిపడం జరిగిందని అన్నారు.

## వ్యక్తిపై కేసు నమోదు

**ఎలిగేడు, ప్రభాతవార్త :**
ఎలిగేడు మండలం ధూళికట్ట గ్రామానికి చెందిన ఓ వివాహితపై జూలపల్లి మండలం కాచాపూర్ గ్రామానికి చెందిన రవీందర్‌రెడ్డి అనే వ్యక్తి రామగుండం మండల కేంద్రంలోని జవహర్‌నగర్‌లోని నేను ఒంటరిగా ఉంటున్న ఇంట్లో ఉండగా అక్రమంగా ప్రవేశించి నాపై పెట్టిన కేసు వాపస్ తీసుకోవాలని దౌర్జన్యం చేసి దాడి చేసే ప్రయత్నం చేయగా నేను అరవడంతో పారిపోయాడని రామగుండం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా రవీందర్‌రెడ్డి పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. నా వ్యక్తి గత ఫోటోలను వాట్సాప్ గ్రూపులో పోస్ట్ చేసినందున జూలపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా 354 సిడి 506 సెక్షన్ల కింద కేసు నమోదు కావడంతో ఆ కేసు వాపస్ తీసుకోవాలని రామగుండం మండల కేంద్రంలోని జబహర్‌నగర్‌లోని మా అమ్మ వాళ్ళ ఇంటికి వచ్చి నాపై దాడి చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. రవీందర్‌రెడ్డి కుటుంబం ద్వారా నాకు ప్రాణహాని ఉందని ఫిర్యాదులో తెలిపారు.

# అంగన్‌వాడీ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి






- నిరవదిక సమ్మెకు సంఘీభావం తెలిపిన ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు

**మంథని - ప్రభాతవార్త :** అంగన్‌వాడీ ఉద్యోగులు న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని అదేవిధంగా వారిని పర్మినెంట్ ఉద్యోగులుగా చేయాలని ఏఐసిసి కార్యదర్శి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ సమస్యల సాధనకోసం చేస్తున్న సమ్మెకు మంగళవారం ఏఐసిసి కార్యదర్శి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు సంఘీ భావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ ఉద్యోగులకు నెలకు వేతనం రూ. 26వేలు ఇవ్వాలని అదేవిదంగా వారికి పెన్షన్, ఈఎస్ ఐ ఉద్యోగులుగా భద్రత సౌకర్యం కల్పించాలని రిటైర్మెంట్ వయసు 60సంవత్సరాలకు నిర్ణయించాలని ఆయన డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ ఉద్యోగులకు ప్రమాదభీమా సౌకర్యం రూ.5లక్షలు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్‌వాడీ ఉద్యోగులకు సముచిత స్థానం కల్పిస్తామని ఆయన హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకుడు బూడిద గణేష్, అంగన్‌వాడీ యూనియర్ అధ్యక్షురాలు వనజరాణి, భూపాలపల్లి డిసిసి అధ్యక్షుడు ఐత ప్రకాశ్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్,వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్, జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి, మండల ప్రచార కన్వీనర్ ఒడ్నాల శ్రీనివాస్, డిసిసి మహిళా కార్యదర్శి ఆయేషా ఫాతి మా ఆరిఫ్, నాయకులు పేరవేన లింగయ్యయాదవ్, కుడుదుల వెంకన్న, పార్వతి కిరణ్, చంద్రు రాజమల్లు, ఎరుకల ప్రవీణ్, మంథని సత్యం, మద్దెల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవితను కలసి శుభాకాంక్షలు తెలిపిన జడ్పీచైర్మన్



**మంథని - ప్రభాతవార్త:** భారత జాగృతి అద్యక్షురాలు ఎమ్మెల్సీ కవితను మంగళవారం జడ్పీ చైర్మన్ పుట్ట మధు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పార్లమెంటులో మహిళా బిల్లును ఆమెదించే విధంగా కృషిచేసిన ఎమ్మెల్సీ కవితకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ మహిళా బిల్లు ద్వార అనేక మంది మహిళలకు రాజకీయంగా ఉన్నత పదవులు దక్కే అవకాశాలు ఉంటాయన్నారు ఆయన వెంట పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# యథావిధిగానే అంగన్వాడీ సేవలు

- జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** అంగన్వాడీ టీచరులన, సహాయకుల కారనంగా అంగన్వాడీ సేవల్లో ఎలాంటి అంతరాయమేమీ లేదని, యాధావిధిగానే సేవలు అందిస్తున్నామని జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి తెలిపారు. సమస్యల పరిష్కారం కోరుతూ కొన్ని అంగన్వాడీ సంఘాలు సమ్మె నోటీసు ఇచ్చాయని, ఈనెల 11వ తేదీ నుండి సమ్మె చేస్తున్నాయని తెలిపారు. జిల్లా 777 అంగన్వాడీ కేంద్రాలుండగా 125 అంగనాన్వడీ టీచర్లు, 105 మంది ఆయాలు మాత్రమే సమ్మెలో ఉన్నారు. ఈ ప్రభావం కేవలం 130 అంగన్వాడీ కేంద్రాల్లో మాత్రమే ఉందని తెలిపారు. కమీషనర్, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, జిల్లా కలెక్టర్, కరీంగనర్ ఆదేశాలు, సూచనల మేరకు అంగన్వాడీ సేవల్లో ఎలాంటి లోపమూ లేకుండా చర్యలు తీసుకున్నామని అన్నారు. ఇందులో భాగంగా అంగన్వాడీకి హాజరవుతున్న చిన్నారులకు వండిన పోషకాహారం అందిస్తున్నారని, అదేవిధంగా గర్భిణీలు, బాలింతలకు టేక్ హోం రేషన్ పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఇందుకోసం సమ్మె చేస్తున్న అంగన్వాడీ కేంద్రాల పరిధిలోని స్వయం సహాయ సంఘాల మహిళల సహాకారం తీసుకుంటున్నామని అనానరు. కేంద్రాలకు హాజరవుతున్న చిన్నారులకు టీ-శాట్ ద్వారా సిలబస్ ప్రకాం పూర్వ ప్రాథమిక విద్య అందిస్తున్నామని తెలిపారు. సమ్మె ప్రభావం ఉన్న 130 అంగన్వాడీ కేంద్రాలను పర్యవేక్షించేందుకు క్షేత్రస్థాయిలో సిడిపిఒ, ఏసిడిపిఒతో పాటు సూపర్వైజర్లు నిరంతం అందుబాటులో ఉండేలా చర్య తీసుకున్నామని పేర్కొన్నారు. సమ్మె అంశాన్ని కమీషనర్, జిల్లా కలెక్టర్ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని, వారి ఆదేశాల మేరకు సమ్మె కారణంగా అంగన్వాడీ కేంద్ర సేవల్లో ఎలాంటి లోపమూ లేకుండా చూస్తున్నామని అన్నారు. అంగన్వాడీలు సమ్మె విరమించి విధుల్లో చేరాలని కోరారు.

## సేమ్స్ ఒలంపియాడ్ నేషనల్ అవార్డుకి

# ఎంపికైన మానస స్కూల్ విద్యార్థి




**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని మానస స్కూల్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌లో ఏడవ తరగతి చదువుతున్న రాగిళ్ల విశ్వతేజ ఈ సంవత్సరం మార్చి నెలలో సేమ్స్ ఫౌండేషన్ వారిచే నిర్వహించిన నేషనల్ లెవెల్ టాలెంట్ టెస్ట్‌లో స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించినందుకు నిన్న హైదరాబాద్‌లో నిర్వహించిన 4 నేషనల్ అవార్డ్స్ ఫెస్ట్ 2023 కార్యక్రమంలో 5000 రూపాయలు నగదు బహుమతి,గోల్డ్ మెడల్,ప్రశంసాపత్రంతో విశ్వతేజను సత్కరించడం జరిగిందని పాఠశాల ప్రిన్సిపల్ రజితరావు తెలియజేయడం జరిగింది.అంతే కాకుండా మరో నాలుగురు విద్యార్థులు పి.దుర్గా (3వ ర్యాంకు),పి.అవినాష్ (10వ ర్యాంకు)లు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఈ అవార్డులను ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ రజితరావు, డైరెక్టర్లు శ్రీధర్‌రావు, హరిచరణ్‌రావు, మౌనికరావులు అభినందించడం జరిగింది.

# తెలంగాణలో ప్రజా సంక్షేమ పాలన కొనసాగిస్తున్న సిఎం కేసీఆర్

- రాజన్నల సంక్షేమం కోసం కృషి - రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్




**గోదావరిఖని, ప్రభాతవార్త:** తెలంగాణలో సిఎం కెసిఆర్ ప్రజా సంక్షేమ పాలన కొనసాగిస్తున్నారని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. మంగళవారం తిలక్ నగర్‌లోని విశ్వం ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసినన రాజన్నల సంఘం ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గతంలో కొంద మంది ముఖ్యంగా ఉన్నటువంటి రాజన్నలను తమ స్వలాభం కోసం విడగొట్టి, రాజకీయ స్వార్థ ప్రయోజనం పొందారనిఅన్నారు. కానీ ఎమ్మెల్యేగా తాను రాజన్నల సంక్షేమం కోసం నా వంతు బాధ్యతగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కలిసికట్టుగా ముందుకు సాగితేనే ఎంతటి సమస్యైనా పరిష్కరించుకోవచ్చని అన్నారు. రాజన్నల అభివృద్ధి కోసం, సంక్షేమం కోసం రాబోయే కాలంలో సొసైటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్ సహకారంతో రామగుండంను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నానని అన్నారు. కొంత మంది ఒక సామాన్యుడు ఎమ్మెల్యే అయితే ఓర్వలేకపోతున్నారని, అసత్యపు ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. 60 ఏళ్ళ కాలంలో ఏమీ చేయని కాంగ్రెస్ ఇప్పుడు ఏదో అభివృద్ధి చేసి చూపిస్తామని అనడం హాస్యాస్పదమని అన్నారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీలు రెండు కూడా మోసపూరిత పార్టీలని అన్నారు. రాబోయే ఎన్నికల్లో విపక్ష పార్టీలకు ఓటు వేస్తే మనకు మనమే అన్యాయం చేసుకున్న వారిమి అవుతామని అన్నారు. రాష్ట్రంలో గొప్ప పాలన అందిస్తున్న సిఎం కెసిఆర్‌కు అండగా నిలిచి, రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. బిఆర్ఎస్ నాయకులు జక్కుల తిరుపతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నగర మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, నాయకులు కౌశిక హరి, ఫ్యాక్స్ చైర్మన్ మామిడాల ప్రభాకర్, కార్పొరేటర్లు బాలరాజ్‌కుమార్, నారాయణ దాసు మారుతి, తోడేటి శంకర్ గౌడ్, చెలుకలపల్లి శ్రీనివాస్, జెవి రాజు, సింహాచలం రత్నాకర్, దొమ్మేటి వాసు, చెలుకలపల్లి సతీష్, అల్లి గణేష్, దండు రవి, రాజన్నల సంఘం బాధ్యులు మెరుగు గట్టయ్య, మొగిలి మల్లేష్ తదితరులున్నారు.

## ఓటరు అవగాహన సైకిల్, బైక్ ర్యాలీలో

# భారీ సంఖ్యలో విద్యార్థులు పాల్గొనాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి

**కరీంనగర్ ప్రభాతవార్త:** ఓటర్ అవగాహన కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న సైకిల్ బైక్ ర్యాలీలో పెద్ద సంఖ్యలో యువత, విద్యార్థులు, ఉద్యోగులు, సైక్లింగ్ సంఘాలు పాల్గొనాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి తెలిపారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్‌లో ఓటరు అవగాహన ర్యాలీకి సంబంధించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఓటర్ అవగాహన కార్యక్రమంలో ఉదయం 6 గంటలకు అంబేద్కర్ స్టేడియం నుండి, కలెక్టరేట్, కమాన్ హైసింగ్, బోర్డు కాలనీ మీదుగా కేబుల్ బ్రిడ్జ్ వరకు అనంతరం అంబేద్కర్ స్టేడియం వరకు సైకిల్, బైక్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సైకిల్ ర్యాలీలో భారీ సంఖ్యలో విద్యార్థులు, యువకులు, ఉద్యోగులు, సైక్లింగ్ సంఘాలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పిడి మెప్మా బి.రవీందర్, జిల్లా మార్కెటింగ్ అధికారి పద్మావతి, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి రాజ వీరు. జిల్లా టూరిజం శాఖ అధికారి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




# కోళ్ళ ఫారాల వ్యర్థాలు, దుర్గంధం, దుర్వాసన భరించలేకపోతున్నాం

- మండల సర్వసభ్య సమావేశంలో ఎంపిపికి ఎంపిటీసీ సంధ్య ఫిర్యాదు



**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం రోజున జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో పలు గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ప్రజాప్రతినిధులు ఏకరువు పెట్టారు. సమావేశంలో రేకొండ గ్రామ ఎంపిటీసీ 01, కొత్తూరి సంధ్య-రమేష్ మాట్లాడుతూ తమ గ్రామ శివారులో ఉన్న దుర్గ కోళ్ళ ఫారం నుండి వెలువడే వ్యర్థాలు, దుర్గంధం, దుర్వాసన తట్టుకోలేక పోతున్నామని, వ్యవసాయ పొలాలకు అతి సమీపంలో ఈ కోళ్ళ ఫారం ఉండటం వలన వాసన భరించలేక కూలీలు వ్యవసాయ పనులకు రావడం లేదని, పనికి వచ్చిన కూలీలు మధ్యాహ్నం చద్ది అన్నం సైతం తినలేక పోతున్నారని, ఈగలు వాలుతూ అనారోగ్యాన్ని కలిగించి విషజ్వరాలు వ్యాప్తి చెందుతున్నాయని తెలుపుతూ వ్రాతపూర్వకంగా ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డికి ఎంపిటీసీ సంధ్య ఫిర్యాధు చేశారు. సమస్యపై స్పందించిన ఎంపిపి మాట్లాడుతూ కోళ్ళ ఫారాల యజమానులకు రెండు మూడు రోజుల్లో నోటీసులు పంపుతామని, ప్రజారోగ్యానికి ఆటంకంగా మారిన కోళ్ళ ఫారాల యజమానులపై చర్యలు తీసుకుంటామని సర్వసభ్య సమావేశంలో తీర్మాణం చేసినట్లు ఎంపిపి తెలిపారు.

# అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌కు అరుదైన అంతర్జాతీయ గుర్తింపు

**- ప్రతిష్టాత్మకమైన అంతర్జాతీయ గ్రీన్ స్కూల్ అవార్డు కైవసం**
**- వెల్లువెత్తిన అభినందనల వర్షం**

**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త :** విద్యతో విద్యార్థులల్లోని మేధాశక్తిని వెలికి తీస్తూ పరీక్ష ఫలితాలలో అత్యుత్తమ విజయబావుటా ఎగురవేస్తున్న అల్ఫోర్స్ ఇ - టెక్నో స్కూల్ ప్రతిభ ఎల్లలు దాటింది. ఏకంగా అంతర్జాతీయ గుర్తింపును పొందింది. ప్రతిష్టాత్మకమైన అంతర్జాతీయ గ్రీన్ స్కూల్ అవార్డును కైవలం చేసింది. ఈ సందర్భంగా ప్రభాతవార్తతో అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నట వి.నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ .. అమెరికాలోని న్యూయార్క్‌లో గ్రీన్ మెంటల్ అవార్డ్స్ వారు నిర్వహించిన అంతర్జాతీయ సదస్సులో భాగంగా ఏర్పాటు ప్రత్యేక వేదికలో ఈ అవార్డు అందజేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అత్యాధునిక వసతులతో విద్యనందిస్తూ, విద్యవిధానాలను విజయవంతంగా అమలుపరుస్తూ సమాజానికి ప్రమాణికంత నిలుస్తూ పరిరక్షణకు చేయూతనిస్తూ అగ్రగామిగా కొనసాగుతున్నదని తెలిపారు. పాఠశాలలో అందిస్తున్న ప్రతి వసతి అంతర్జాతీయ ప్రమాణాలతో ఉందని, ప్రతి అంశాన్ని చక్కగా బోధిస్తూ సామాజిక బాధ్యతతో వ్యవహరిస్తూ ఉత్తమంగా కర్యకలాపాలను నిర్వర్తిస్తున్నామని తెలిపారు. పాఠశాలలో వార్షిక ప్రణాళికలో భాగంగా అపార అనుభవం గల ఉపాధ్యాయులతో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు సర్వతోముఖాభివృద్ధికై అహర్నిశలు కృషి చేస్తున్నామని, సత్ఫలితాలు సాధిస్తున్నామని తెలిపారు. గత 33 సంవత్సరాలుగా విద్యార్థులకు అనుసరిస్తున్న బోధన పద్ధతులను, ఆదర్శనీయంగా కొనసాగిస్తున్న బోదనను దృష్టిలో పెట్టుకుని ప్రత్యేకంగా మార్గదర్శంగా చక్కటి సంచలనాత్మక ఫలితాలను సాధిస్తున్నదని అన్నారు. ఇటీవల కాలంలో అమెరికాలోని న్యూయార్క్‌లో నిర్వహించినటువంటి అంతర్జాతీయ ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ వారి సమావేశంలో భాగంగా నిర్వహింపబడిన అంతర్జాతీయ గ్రీన్ స్కూల్ అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో అతిరథమహారథులు, ప్రఖ్యాత వ్యక్తులు చేతులమీదుగా పాఠశాల అవలంభిస్తున్న పలు విద్యావిదానాలను ప్రశంసిస్తూ అవార్డును ప్రధానం చేశారు. ఈ అవార్డు రావడం ద్వారా విద్యాసంస్థల బాధ్యత మరింత పెట్టింపు అయ్యిందని, ప్రతిష్టాత్మక అవార్డు రావడం వల్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, ఈ అవార్డు రావడానికి ఎల్లప్పుడు చేయూతనిస్తూ ఉత్సాహపరుస్తున్న తల్లిదండ్రులకు, తరగతి గదుల్లో అత్యుత్తమ ప్రమాణాలను పాటిస్తూ విద్యార్థుల్లో అవగాహన కల్పిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న సిబ్బందికి, ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలియజేశారు. అవార్డు రావడంతో అల్ఫోర్స్ నరేందర్‌రెడ్డి తెలంగాణ ఖ్యాతికి రెట్టింపు చేశారని, భారతదేశ విద్యావిధానాలను వన్నె తెచ్చారని, పలువురు విద్యావేత్తలు, శ్రేయోభిలాషులు, విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రులు, విద్యార్థులకు హర్షం వ్యక్తం చేశారు.






# హిందువుల పండుగ పట్ల కరీంనగర్ నగరపాలక సంస్థ నిర్లక్ష్యం

**- బీజేపీ కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు**

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** హిందువుల ఆరాధ్య దైవం, ప్రథమ పూజలందుకునే వినాయక నవరాత్రి ఉత్సవాల పట్ల కరీంనగర్ నగరపాలక సంస్థ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, కరీంనగర్‌లోని వినాయక మండపాల వద్ద మున్సిపల్ కార్పొరేషన్ కనీస ఏర్పాట్లు చేయకపోవడం తగదని బీజేపీ కరీంనగర్ పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు అన్నారు. మంగళవారం కరీంనగర్‌లో ఆయన మాట్లాడుతూ.. వినాయక చవితి పర్వదినం, నవరాత్రి ఉత్సవాలను దృష్టిలో ఉంచుకొని నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో కనీస సౌకర్యాలు రోడ్లు, విద్యుత్ సౌకర్యం, మంచినీటి వసతి కల్పించకపోవడం విచారకరమన్నారు. కరీంనగర్‌లోని చాలా ప్రాంతాల్లోని మండపాల వద్ద రహదారులు సరిగ్గా లేవన్నారు. మండపాల వద్ద గుంతలు పూడ్చి, డస్ట్ పోయాల్సిన నగరపాలక సంస్థ నిద్రమత్తులో ఉందన్నారు. ఇప్పటికీ వినాయక నవరాత్రి ఉత్సవాల కోసం కనీస ఏర్పాట్లపై మున్సిపల్ కార్పొరేషన్ ఆలోచన చేయకపోవడం సరికాదన్నారు. హిందువుల పండుగల పట్ల మున్సిపల్ కార్పొరేషన్ వివక్ష ప్రదర్శిస్తున్నట్లు స్పష్టంగా కనిపిస్తుందన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ మేయర్, కమీషనర్‌లు తక్షణం వినాయక మండపాల వద్ద తగిన సౌకర్యాలు కల్పించడానికి చర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# జిల్లా పరిషత్ సుందరగిరి హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలుగా పావని

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామ జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలుగా బదిలీపై వచ్చిన పావని మంగళవారం రోజున విధుల్లో చేరారు. వీరు గతంలో ఇదే మండలంలో చిగురుమామిడి జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలుగా, మండల విద్యాధికారిగా పనిచేశారు. వారు తిరిగి మళ్ళీ ఇదే మండలానికి బదిలీపై రావడం పట్ల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా పావని గారిని పలువురు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కలిసి అభినందించారు. ఇందులో కిషన్‌నాయక్, సత్యనారాయణ, బాల్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సహకార సంఘంలో రైతులే యజమానులు

**- డిసిఓ రామాంజనేయచార్యులు - ఊటూరులో సీఎస్‌సి సెంటర్ ప్రారంభం**

**మానకొండూర్, ప్రభాతవార్త :** ప్రాథమిక సహకార సంఘాలలో రైతులే యజమానులని, పాలకులు సేవకులని డిసిఓ రామంజనేయచార్యులు అన్నారు. మంగళవారం మానకొండూర్ మండల పరిధిలోని ఊటూర్ ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఊటూరు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన సిఎస్‌సి సెంటర్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా డిసిఓ రామాంజనేయచార్యులు, కేడీసీసీబీ సీఈఓ ఎం.సత్యనారాయణరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిసిఓ రామాంజనేయచార్యులు మాట్లాడుతూ లక్ష్మీపూర్, రంగపేట, వెల్ది, వేగురుపల్లి, ఊటూర్ గ్రామాలలో ప్రజలు ఇతర బ్యాంకులో నగదును డిపాజిట్ చేయవద్దని, ఊటూర్ సంఘంలో నగదును డిపాజిట్ చేస్తే ఇతర బ్యాంకుల్లో కంటే ఎక్కువ వడ్డీని అందించడం జరుగుతుందని, అంతేకాకుండా సంఘం అభివృద్ధి చెందుతున్నారు. ఇతర బ్యాంకుల కంటే కేడీసీసీబీ బ్యాంకులో తక్కువ వడ్డీకి రుణాలను అందజేస్తున్నట్లు రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఉమ్మడి జిల్లాలోనే ఊటూరు ప్రథమిక సహకార సంఘం నూతన ఒరవడితో అభ్యున్నతిగా ఎన్నో సేవలు అందిస్తూ సంఘం అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకార సంఘాల అభివృద్ధికి కృషి చేస్తున్నాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం జాతీయస్థాయిలో మూడు సేవలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఉత్పత్తులు, సేంద్రీయ ఎరువులు, విత్తన ఉత్పత్తి విదేశాలకు ఎగుమతులను చేసుకోవడం జరుగుతుందన్నారు. రాబోయే రోజుల్లో ఊటూరు సంఘం నుండి విదేశాలకు బియ్యాన్ని ఎగుమతి చేయానున్నారని తెలిపారు. గ్రామస్థాయిలో నుండి ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతులు చేసినప్పుడే అభివృద్ధి చెందుతామన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా కూతురు సంఘం ఆధ్వర్యంలో జనరిక్ మందుల షాపు అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. అలాగే సంఘం ఆధ్వర్యంలో హెచ్‌పి ఏజెన్సీని ఇవ్వనున్నట్లు తెలిపారు. సహకార సంఘాల అభివృద్ధికి రైతులు సహకరించాలని కోరారు. ముందుగా ఊటూర్ గ్రామానికి విచ్చేసిన ముఖ్య అతిథులకు సొసైటీ అధ్యక్షుడు ముద్దసాని ప్రదీప్‌రెడ్డి, పాలకవర్గం ఆధ్వర్యంలో పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ ఎలగందుల సుదర్శన్, ఎంపీటీసీ గోపు మమతా శ్రీనివాస్‌రెడ్డి, ఊటూర్ సంఘం అధ్యక్షుడు ముద్దసాని ప్రదీప్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు ఎడ్ల సతీష్, ఉపసర్పంచ్ రామిడి శ్రీనివాస్‌రెడ్డి, పిడిసి సత్యనారాయణ, ఏఓ శ్రీనివాస్‌రెడ్డి, సీఎస్ఎస్ జిల్లా మేనేజర్ శ్రీధర్, మానకొండూర్ కేడీసీసీబీ మేనేజర్ శ్రీకాంత్‌రెడ్డి, నోడల్ అధికారి రాజు, ఏఈఓ హరీష్, ఊటూరు సంఘం సీఈవో రవీందర్, అసిస్టెంట్ సీఈవో స్వామిరెడ్డి, పాలకవర్గం సభ్యులుమందల సంపత్‌రెడ్డి, ఎర్ర మల్లయ్య, భాగ్యమ్మ, సుభాష్, సత్యనారాణరెడ్డి, మల్లేశం, కొమరమ్మ, చక్రవర్తి, లక్ష్మీ, ఓదయ్య, నరసింహారెడ్డి, సతీష్, రామ్‌రెడ్డి, రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

## నిమజ్జన పాయింట్ల వద్ద క్రేన్, లైటింగ్, రక్షణ కంచెలు, పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలి



**మానకొండూర్, ప్రభాతవార్త :** గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి అన్నారు. మంగళవారం మానకొండూర్ చెరువు, కొత్తపల్లి చెరువు, చింతకుంట కెనాల్‌లో ఈనెల 27, 28న నిర్వహించే గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పోలీస్ కమీషనర్ సుబ్బారాయుడుతో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గణేష్ నిమజ్జనం వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. గణేష్ నిమజ్జనం పాయింట్ల వద్ద రక్షణ కంచెలు, లైటింగ్, పెద్ద క్రేన్లు, భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గజ ఈతగాళ్లను అందుబటులో ఉంచాలని, నిమజ్జనం ప్రాంతాల్లో వైద్య శిభిరాలు ఏర్పాటు చేయాలన్నారు. పబ్లిక్ అడ్రస్ సిస్టం, విద్యుత్ అంతరాయం కలిగనట్లయితే ఇబ్బందులు తలెత్తకుండా జనరేటర్లను ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి ఘాట్ వద్ద పోలీస్, మున్సిపల్ సిబ్బంది, గజ ఈతగాళ్లతో పాటు వాలంటీర్లను కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. ఈనెల 27రాత్రినుండి 28తేదీ ఉదయం వరకు జరిగే నిమజ్జన కార్యక్రమం నిర్వహించే ప్రాంతంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండ తగిన చర్యలు తీసుకోవాలన్నారు. నిమజ్జనం సజావుగా జరగడంతో పాటు నిమజ్జనం తరువాత విగ్రాహాలతో సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తసుకునేల ప్రతి నిమజ్జనం పాయింట్ వద్ద ఒక నోడల్ అధికారిని నియమించడం జరుగుతుందన్నారు. గణేష్ నిమజ్జనం వద్ద భక్తులు అధికారులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్, ఆర్‌డిఓ కె.మహేశ్వర్, డిపిఓ వీరబుచ్చయ్య, జిల్లా మత్స్యశాఖ అదికారి దేవేందర్, ఎసిపిలు కరుణాకర్‌రావు, నరేందర్, కొత్తపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ రుద్రరాజు, మానకొండూర్ జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, మున్సిపల్ కమీషనర్ వేణుమాధవ్, మానకొండూర్ సీఐ రాజకుమార్, ఇరిగేషన్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# ఈ నెల 21న చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య నాయకత్వంలో ఈనెల 21న ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఆది మల్లేశం పేర్కొన్నారు. యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఆది మల్లేశం పటేల్ హాజరై ఛలో ఢిల్లీ పోస్టర్ ఆ సంఘం కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆది మల్లేశం పటేల్, నర్సింగోజు శ్రీనివాస్ చారి మాట్లాడుతూ.. ఈనెల 21న ఛలో ఢిల్లీ కార్యక్రమానికి పెద్ద ఎత్తున అన్ని కుల సంఘాలు, నాయకులు పార్టీలకు అతీతంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గాండ్ల రమేష్ పటేల్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి పయ్యావుల మహేష్, యువజన సంఘం నగర ఉపాధ్యక్షులు రావుల రాజు, బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఊరూరా.. ఘనంగా పూజలందుకుంటున్న గణనాథులు..

**మారుమ్రోగుతున్న మైకులు..**

జమ్మికుంట (హుజురాబాద్ఆర్సీ), ప్రభాతవార్త:



గ్రామాలలో గతంలో ఎన్నడు లేని విధంగా వినాయక మంటపాలు ఎక్కువ సంఖ్యలో ఏర్పాటు అయ్యాయి. ఈ యేడు సమృద్ధిగా వర్షాలు పడడం, గణనాథుని చతర్థి పూజలకు 26 రకాల పుష్పపత్రాలు పుష్కలంగా లభించడంతో హుజురాబాద్ నియోజకవర్గంలోని ఐదు మండలాలు హుజురాబాద్, జమ్మికుంట, కమలాపూర్, ఇల ్లందకుంట, వీణవంక మండలాల పరిధిలో గతంలో ఎన్నడు లేని విధంగా ఈసారి రాజకీయాలకు అతీతంగా గ్రామాలలోని యువత వినాయక భజనమండలి సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, వ్యాపార సంస్థలు అత్యంత ఉత్సాహంతో ఇండ్ల ముందు మామిడి తోరణాలు, పూల దండలతో గణనాథునికి స్వాగతం పలికారు. ఇండ్లలో, వ్యాపార సంస్థలలో గణనాథుడు పూజలు అందుకున్నాడు. 108 గ్రామాల పరిధిలో ఉత్సాహవంతులైన యువకులు వినాయక మంటపాలు ఏర్పాటు చేసి పెద్ద రూపంలో ఉన్న గణనాథున్ని ప్రతిష్టించి, నవరాత్రులు భక్తిశ్రద్ధలతో పూజలు జరిపించి అంగరంగ వైభవంగా, డిజె సౌండ్స్ తో గ్రామాలు, పట్టణాలలో మైకులు మారుమ్రోగి పోతున్నాయి. దీనితో యువత గత 10రోజులుగా ఏర్పాట్లు చేసుకున్నారు. కొద్ది రోజుల్లో ఎమ్మెల్యే ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో వినాయక కమిటీల దృష్టి అధికార పార్టీ.. ప్రతిపక్ష పార్టీ రాజకీయ నేతలపై ఒక్కసారిగా పడింది. హుజురాబాద్ బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డిలు ఇప్పటికే వందలాది వినాయక విగ్రహాలకు పైగా గ్రామాల వినాయక ఉత్సవ కమిటీలు వినాయకుని చందా కోసం, విగ్రహ కొనుగోలు కోసం, ఆర్థిక సహకారం అందించారు. కొద్ది నెలల్లో జరుగనున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని నాయకులు సైతం ఎవరి మనస్సులను నొప్పించలేకపోయారు. దీనితో నాయకులకు ఆర్థిక భారం ఇప్పటికి తడిసి మోపడైంది. కలియుగంలో భగవంతున్ని పూజిస్తే అప్పటికప్పుడు కోర్కెలు తీరుస్తాడో.. లేడో తెలియదు కానీ, ప్రజల ముందు ప్రత్యేక్షంగా దర్శనమిస్తున్న ప్రజా ప్రతినిధులు మాత్రం అడగగానే అమ్మలాగా, అందినంతగా సహకరిస్తుండడంతో ఈసారి హుజురాబాద్ నియోజకవర్గంలో నవరాత్రి ఉత్సవాలు గతంలో కంటే ఎక్కువ సంఖ్యలో అంచనాలకు అందకుండా వినాయక మంటపాలు ఏర్పాటుచేసారు. మరో పక్క మున్సిపాలిటీ పరిధిలో హుజురాబాద్, జమ్మికుంటలో మున్సిపల్ చైర్మన్లకు, మండలాలలోని ఎంపిపిలకు మంటపాల ఏర్పాటు కమిటీల తాకిడి ఉధృతంగానే ఉంది. విగ్రహాల అమ్మకాల డిమాండ్ పసిగట్టిన వ్యాపారులు మండల కే ంద్రాలకు లారీలకు లారీలే విగ్రహాలను దించుకుని పెద్ద మొత్తంలో అమ్మకాలు జరిగాయి. ప్రజా ప్రతినిధులు మాత్రం ఓటర్ దేవుళ్లను ఓటు ఉన్న మనిషికి కోటి దండాలు పెడుతూ గణనాథుని కంటే ఎక్కువ ఘనంగా ఆదరిస్తున్నారు. ఈ నవరాత్రులలో వినాయక మంటపాల వద్ద డిజె సౌండ్ సిస్టంతో మైకులు వినాయకుని పాటలతో పాటు ఆపాట.. ఈపాట అనకుండా తీన్మార్ పాటలతో పంటపాల వద్ద మైకులు ప్రతిధ్వనులు చేస్తున్నాయి.

# హుజూరాబాద్ వార్త



## మహిళ బిల్లు దేశానికి గర్వ కారణం..

**- బిజెపి జిల్లా మహిళ మోర్చా అధికార ప్రతినిధి**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



భారత ప్రభుత్వం చిరుకాల సమస్యగా మిగిలిపోయిన మహిళలకు 33శాతం రిజర్వేషన్ బిల్లు కేబినేట్‌లో అమోదింప జేయడం పట్ల భారత ప్రధాని మోడికి కరీంనగర్ జిల్లా బిజెపి మహిళ మోర్చా అధికార ప్రతినిధి కంకణాల రమారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ప్రపంచ దేశాలకు భారత ప్రభుత్వ మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించడం మహిళల పట్ల ప్రభుత్వానికి ఉన్న గౌరవమని, భారతదేశం గర్విస్తున్నదని రమారెడ్డి అన్నారు. ప్రజాస్వామ్యంలో మహిళలకు సమూచిత స్థానం కల్పించడం బిజెపి ప్రభుత్వం తీసుకున్న సహోసపేత నిర్ణయమని రమారెడ్డి కొనియాడారు. ఇప్పటి నుండి గ్రామ పంచాయితీ మొదలుకుని, పార్లమెంట్ వరకు చట్ట సభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ అమలు జరగడం వల్ల బడుగు, బలహీన వర్గాల మహిళలకు మరింత న్యాయం జరగుతుందని అధికార ప్రతినిధి రమారెడ్డి అన్నారు. మహిళ బిల్లుకు కృషి చేసిన రాష్ట్ర బిజెపి నేతలకు, కేంద్ర ప్రభుత్వంలోని బిజెపి నేతలందరికి మహిళా మోర్చా పక్షాన ధన్యావాదాలు తెలిపారు.

## ఎస్సి వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో నిరసనలు.

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



ఎస్సిల వర్గీకరణకు అన్ని వర్గాలు మద్దతు ఇస్తున్న బిల్లు పెట్టకపోవడం పాలకుల మోసమేనని, ఎస్సిల వర్గీకరణ బిల్లును ఈ పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో ప్రవేశపెట్టి చట్టబద్దత కల్పించాలనే డిమాండ్‌తో మహాజన నేత మందకృష్ణ మాదిక ఆధేశాల మేరకు మంగళవారం కమలాపూర్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట చిలువేరు సంపత్ మాదిగ ఆధ వ్వర్యంలో ఎమ్మార్పిఎస్, ఎంఎస్పి నిరసన దీక్షలు చేపట్టారు. ఎమ్మార్పి ఎస్ హన్మకొండ జల్లి ప్రదాన కార్యదర్శి అంకిల్ల రాజు దీక్షను ప్రారంభించి మాట్లాడుతూ పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో ఎస్సి వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని కోరారు. లేనియెడల రానున్న రోజుల్లో బిజెపికి తగిన గుణ పాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నద్దునూరి ప్రసాద్, కిరణ్, ఈసంపెల్లి స్వామి, అంకిల్ల రాజమల్లు, కుమ్మరి రమేష్, అనిల్, కాంతారావు, శ్రీను, రాములుతో పాటు పలువురు పాల్గొన్నారు.

## తెలంగాణ బిసి సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా దాసరి రామ్మూర్తి గౌడ్

జమ్మికుంట, ప్రభాత వార్త:



తెలంగాణ బిసి సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా జమ్మికుంటకు చెందిన దాసరి రామ్మూర్తి గౌడ్ ను నియమించారు. ఈ సందర్భంగా దాసరి రామ్మూర్తి గౌడ్ మాటాడుతూ.... నన్ను తెలంగాణ బిసి సంక్షేమ సంఘం కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించిన, నా నియామకానికి సహకరించిన తెలంగాణ బిసి సంక్షేమ సంఘం జాతీయ నాయకులకు రాష్ట నాయకులకు జిల్లా, మండల, గ్రామస్థాయి నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నాపై నమ్మకంతో జిల్లా బాధ్యతలు అప్పగించిన నాయకుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని బిసి సంక్షేమ సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని దాసరి రామ్మూర్తి గౌడ్ తెలిపారు.

## రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవండి

**-మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు**

జమ్మికుంట, ప్రభాత వార్త:



ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలువాలని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు అన్నారు. మంగళవారం జమ్మికుంట పట్టణంలోని మారుతి నగర్‌లో జయ బోర్‌వెల్ యజ మాని బేడ బుడగ జంగాల సంఘం మండల అధ్యక్షుడు తూర్పాటి లింగయ్య ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయగా, ముఖ్య అతిధిగా వచ్చిన మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు హజరై య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతి నగర్ లో రక్తదాన శిబిరంలో రక్తదానం చేయటం ద్వారా ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగుల ప్రాణాలను కాపాడేందుకు ఉపయోగపడుతుందని, ఆరోగ్యవంతులు, యువత రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని ఆయన పిలుపు నిచ్చారు. అనంతరం లింగయ్య మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ పాడి కౌశిక్ రెడ్డి విజయం కోరుతూ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. జమ్మికుంట సిఐ బర్పాటి రమేష్, జమ్మికుంట సింగిల్ విండో చైర్మన్ పొనగంటి సంపత్, మాజీ మార్కెట్ చైర్మన్ పోల్నేని సత్యనారాయణ రావు, బేడబుడగ సంఘం నాయకులు మల్లయ్య, శివ, గంగయ్య, సమ్మయ్యలతో పాటు రెడ్ క్రాస్ సొసైటి బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ కిషన్ రావు, డిపిఎం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న జమ్మికుంట వ్యాపారీ వెనిశెట్టి ప్రకాష్

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట ప్రముఖ వ్యాపారవేత్త, ఆర్యవైశ్య ముద్దుబిడ్డ వెనిశెట్టి ప్రకాష్ హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బల్మూరి వెంకట్ సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బల్మూరి వెంకట్ వెనిశెట్టి ప్రకాష్ కి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వెనిశెట్టి ప్రకాష్ గత 30 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీలో పనిచేసి ఏ పార్టీలో చేరకుండా తెలుగుదేశం పార్టీలో వివిధ పదవులు అనుభవించారు. ఇప్పుడు సోనియాగాంధీ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలకు, కాంగ్రెస్ పార్టీకి ఆకర్షితుడై కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన తనకు ఉన్న అనుభవంతో ఈ ప్రాంతంలో బల్మూరి వెంకట్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొలుగూరి సదయ్య, కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట పట్టణ అధ్యక్షులు కసుబోజుల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట మండల అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, కాంగ్రెస్ పార్టీసీనియర్ నాయకులు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతపై విద్యార్థులచే మానవహారం

ఎలిగేడు, ప్రభాతవార్త :



ఎలిగేడు మండలం లాలపల్లి ఎంపిపి ఎస్ పాఠశాలలో మంగళవారం ప్రధానోపాధ్యాయుడు బొల్లం ప్రదీప్ విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టారు. ప్రతి ఒక్కరు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ మీ తల్లిదండ్రులకు స్వచ్ఛతపై వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సింగరెట్టి ఎల్లవ, అంగన్వాడి కార్యకర్త వసంత, ఆశతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## వినాయక విగ్రహాల తయారీ కేంద్రంలో అపశృతి

**- ప్రహరి గోడ కూలి వినాయక విగ్రహాలు ధ్వంసం**

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణంలోని వినాయక విగ్రహాల తయారీ కేంద్రంలో అపశృతి చోటుచేసుకుంది. వినాయక విగ్రహాలు తయారు చేస్తున్న స్థలానికి పక్కనే ఉన్న స్థలంలో ఆ స్థలం యజమాని జెసిబితో తన స్థలాన్ని చదును చేస్తుండగా ప్రమాదవశాత్తు గోడకూలీ తయారు చేసిన వినాయక విగ్రహాలపై పడడంతో అవి నేలమట్టమై ధ్వంసం అయ్యాయి. రూ. 2.50 లక్షల మేర ఆర్థిక నష్టం వాటిల్లిందని, రాజస్థాన్ కు చెందిన వినాయక విగ్రహాల తయారుదారు అందారం అనే వ్యాపారి తెలిపారు. ఈ విగ్రహాలు ఆర్డర్ పై బుక్ చేసుకున్నవని వ్యాపారి ఆవేదన వ్యక్తం చేశారు. తనకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని ఆయన కోరారు.

## మహిళా బిల్లుకు కృషి చేసిన కవిత చిత్ర పటానికి పాలాభిషేకం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



మహిళా బిల్లును 33శాతం ఆమోదం తెలుపుతూ పార్లమెంట్‌లో బిల్లు పెడుతున్న సందర్భంగా ఆర్జీ 2లో పని చేస్తున్న మహిళలు సంతోషం వ్యక్తం చేస్తూ బిల్లు ఆమోదానికి కృషి చేసిన కల్వకుంట్ల కవిత చిత్ర పటానికి మంగళవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా మహిళా బిల్లు కోసం పోరాటాలు జరుగుతున్నప్పటికీ కల్వకుంట్ల కవిత ఎంపీగా గెలిచినప్పటి నుంచి రాజ్యాంగ బద్ధంగా మహిళలకు అన్ని రంగాలలో 33శాతం రిజర్వేషన్ కల్పించాలని పార్లమెంట్‌లో అడగటంతోపాటు అనునిత్యం ప్రతి కార్యక్రమంలో అనేక వేదికలపై మహిళా బిల్లు కోసం మాట్లాడుతూ అన్ని రాష్ట్రాల మహిళలను ఒకే వేదికపై నినాదాలు వినిపించేలా ఢిల్లీలో అనేక నిరసన కార్యక్రమాలు చేపట్టడంతోపాటు రాష్ట్రంలో అనేక కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని రాష్ట్రాల కంటే మహిళలకు అన్ని రంగాలలో అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, గతంలో మగవాళ్లకు మాత్రమే సింగరేణిలో డిపెండెంట్ అవకాశాలు కల్పించే వారని, కానీ కల్వకుంట్ల కవిత తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘానికి గౌరవ అధ్యక్షురాలుగా అయినప్పటి నుంచి సింగరేణిలో కూడా మహిళలకు అవకాశం కల్పించాలని, ఆడ పిల్లలు తల్లిదండ్రులకు భారం కాకూడదని మంచి మనస్సుతో ఆలోచన చేసి మా అందరికీ అవకాశం కల్పించడం వల్ల తల్లిదండ్రులకు భారం కాకుండా తల్లిదండ్రులను చూసుకోగలుగుతున్నామని, ఇలాంటి అవకాశం కల్పించినందుకు కవితకు రుణ పడి ఉంటామని, వారిని ఎప్పుడూ మహిళా లోకం మర్చిపోదని, తోడుగా ఉంటామని తెలిపారు. జీఎం ఆఫీస్‌ఫిట్ సెక్రటరీచిప్ప సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళలు శ్రీలక్ష్మి, దివ్య, భవిత్, ఉమా, జయ, సమత, లక్ష్మి తదితరులున్నారు.

## సోషల్ మీడియాలో నేరాలు బారిన పడకుండా జాగ్రత్త వహించాలి

- అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలి
- మహిళలు ఆత్మస్థైర్యంతో ఉండాలి
- సిఐ గోపతి రవీందర్

చొప్పదండి ప్రభాతవార్త:

నేటి తరం విద్యార్థులు మహిళలు సోషల్ మీడియాలో నేరాల బారిన పడకుండా పలు జాగ్రత్తలు తీసుకోవల్సిన అవసరం ఉందని చొప్పదండి సిఐ గోపతి రవీందర్ అన్నారు. ఈ మేరకు కరీంనగర్ కమీషనర్ సుబ్బారాయుడు ఆదేశాల మేరకు పట్టణంలోని సాంఘిక సంక్షేమశాఖ బాలికల గురుకుల కళాశాలలో షీటీమ్ పోలీస్ కళాబృందంతో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు, మహిళలు అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని ముఖపుస్తకంలో, ఇన్‌స్టాగ్రామ్‌లో ఫోటోలను షేర్ చేయకుండా ఉండాలని కోరారు. సెల్‌ఫోన్‌కు ఎంత దూరంగా ఉంటే, అంత మంచిదని తెలిపారు. ఆడపిల్లలపై జరుగుతున్న నేరాలు వాటి శిక్షలు బాలల సంరక్షణ హక్కులు సైబర్ నేరాలపై విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. పాస్‌వర్డు అకౌంట్ గురించి ఎవరికి చెప్పవద్దని, ఫోటోలు వీడియోలు పోస్టు చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఒకవేళ సోషల్ మీడియాలో హరాస్‌మెంట్‌కు గురి అయితే పోలీసులకు సమాచారం అందించాలని లింకులపై క్లిక్ చేయకూడదని అన్నారు. మీకు అందుబాటులో ఉండే 100 నెంబరుకు గాని, షీటీమ్ నెంబర్ 8712670759 కు ఫోన్ చేయాలని కోరారు. డ్రంక్ అండ్ డ్రైవ్ ట్రిబుల్ రైడ్, రాష్ డ్రైవింగ్ చేయవద్దని సూచించారు. హెల్మెట్‌ను తప్పకుండా ధరించాలని అన్నారు. ఈ సందర్భంగా చైతన్య పోలీస్ కళాబృందం ఆటపాటలతో విద్యార్థులను ఆకట్టుకుని విజ్ఞాన వినోద విషయాలపై అవగాహన పరిచారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎల్. స్వాతి, గురుకుల కళాశాల ఉపాధ్యాయ వర్గం ఆధ్వర్యంలో కళాబృందాన్ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎల్. స్వాతి



మాట్లాడుతూ విద్యార్థులకు ఆటపాటల ద్వారా ఎన్నో విషయాలను తెలియజేశారని ఈ కార్యక్రమాన్ని రూపకల్పన చేసిన పోలీస్ కమీషనర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో షీటీమ్ హెడ్‌కానిస్టేబుల్ పర్శరాములు, షీటీమ్ కానిస్టేబుల్ స్వప్న, పోలీసు కళాబృందం ఇంచార్జీ ఎఆర్ఎస్ఐ ముల్కల కాంతయ్య, చైతన్య కళాబృందం సభ్యులు ఎ. దేవేందర్, ఆర్. అజయ్, టి. శ్రీనివాస్, బి. రమేష్, వి.కిరణ్, టి. సమ్మయ్య, బి. లక్ష్మణ్, ఎస్. హరీష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ చేరికలు

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన పలువురు మంగళవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ముత్యంపేటకు చెందిన సంత ప్రకాష్ రెడ్డి, సంత శ్రీధర్ రెడ్డి, కొమ్ముల సుదర్శన్ రెడ్డి, కదిరి రమణారెడ్డి, కమలాకర్ రెడ్డి, ఏలేటి కిట్టు రెడ్డి, కొమ్ముల మహేష్ రెడ్డిలు చొప్పదండి నియోజకవర్గం పార్టీ ఇంచార్జీ సత్యం, జిల్లా పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్, కిసాన్ సెల్ అధ్యక్షులు సత్యం ఆధ్వర్యంలో పార్టీలో చేరగా వీరందరికి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పార్టీ కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆనంద రెడ్డి, మాజీ ఎంపిపి ఆదిరెడ్డి, మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కంచర్ల లక్ష్మణాచారి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నేరెళ్ల సతీష్ రెడ్డి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొలకాని మారుతి, ప్రధాన కార్యదర్శి అల్లూరి రాజిరెడ్డి, నల్ల తిరుపతి రెడ్డి, మిలిటరీ శ్రీనివాస్, ఎల్ఈడి శేఖర్ రెడ్డి, తోట సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మట్టి గణనాథుల పంపిణీ

రుద్రంగి, ప్రభాత వార్త:



రుద్రంగి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఎంపిపి గంగం స్వరూపరాణి, జడ్పిటిసి గట్ల మీనయ్య లు సోమవారం మట్టి గణనాథులను గ్రామస్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ సహకారంతో పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషిగా మట్టి గణనాథులను గ్రామస్థులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు దయ్యాల కమలాకర్, నాయకులు గంగం మహేష్, మంచె రాజేశం, కొమురె శంకర్, చెప్యాల గణేష్, బండారి నర్సయ్య, మేకల రాజేందర్, దయ్యాల నారాయణ, దుబ్బ రవి, దాసరి గంగారాజం, కాదాసు లక్ష్మణ్, గొల్లెం నర్సింగ్, కొడగంటి శ్యామ్, అంబటి రాములు, కర్ణవత్తుల దేవేందర్, పూదరి శ్రీనివాస్, సింగారపు గంగారెడ్డి, తుమ్మన్నపల్లి రామకృష్ణ, కుమార్ తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

**- లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో.....**

లయన్స్ క్లబ్ రుద్రంగి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని హనుమాన్ ఆలయ ఆవరణలో సోమవారం 150 మట్టి గణపతుల ప్రతిమలను లయన్స్ క్లబ్ అధ్యక్షులు మంచె రమేష్ గ్రామస్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా క్యాబినెట్ సభ్యులు తీపిరెడ్డి వెంకట్ రెడ్డి, లయన్స్ క్లబ్ సభ్యులు బండి యాదగిరి, కర్ణవత్తుల దేవేందర్, తీగల శేఖర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త

## గణనాథునికి తుల ఉమా ప్రత్యేక పూజలు

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం మల్యాల గ్రామంలో కేజీవై యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద జడ్పి మాజీ చైర్ పర్సన్ తుల ఉమా మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా తులా ఉమా మాట్లాడుతూ గణేష్ కరుణ కటాక్షలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి చిలుక పెంటయ్య, స్థానిక యువజన సంఘ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గణనాథునికి ఆది శ్రీనివాస్ పూజలు

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం మల్యాల గ్రామంలో కెజివై యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని మండపం వద్ద జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. జడ్పిటిసి నాగం కుమార్‌తో కలిసి గణనాథునికి ప్రత్యేక పూజలు చేసి, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆ వినాయక స్వామి కృపా కటాక్షలు ప్రజలందరిపై ఉండి ఆయురారోగ్యాలతో ఉండి, పాడి పంటలు సమృద్ధిగా పండి ప్రాంతమంతా చల్లగా ఉండేలా చూడాలని భగవంతుని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొట్టే ప్రభాకర్, పొంచెట్టి రాకేష్, భీమరాజు కనకరాజు, సతీష్, ఈసరి శ్రీనివాస్, నేదూరి అభిలాష్, గొట్టే కిష్టయ్య, సంతోష్, శంకర్, పొంచెట్టి తిరుపతి, తిరుపతి, నీలి మధుపాల్, కొట్టే రాజు, కొట్టే రాహుల్, రాము, లక్ష్మణ్ తదితరులున్నారు.

## కార్మిక రత్న నేషనల్ అవార్డుకు ఎంపికైన జరుపుల ఉమేష్ రావు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



కార్మిక రత్న నేషనల్ అవార్డు 2023కు గాను జరుపుల ఉమేష్ రావు ఎంపికైనట్లు సెలక్షన్ కమిటీ నేషనల్ చైర్మన్, బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ తెలిపారు. ఈ మేరకు ఆహ్వాన పత్రాన్ని హైదరాబాద్‌లోని బహుజన సాహిత్య అకాడమీ జాతీయ కార్యాలయంలో మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం అక్టోబర్ 15వ తేదీన దేశ రాజధాని న్యూఢిల్లీలో జరిగే ఆల్ ఇండియా బహుజన రైటర్స్ 4వ నేషనల్ కాన్ఫరెన్స్ సందర్భంగా కార్మిక రత్న నేషనల్ అవార్డును జరుపుల ఉమేష్ రావుకు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అకాడమీ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.ఎం.గౌతం, రాష్ట్ర కార్యదర్శి కనుకుంట్ల విజయ్ కుమార్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బాదె వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

# కాంగ్రెస్ గ్యారంటి కార్డుతో బడుగుబలహీన వర్గాల అభ్యున్నతి

**- కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే రాష్ట్ర అభివృద్ధి**

**- ఏఐసిసి ప్రధాన కార్యదర్శి కిష్టఫర్ తిలక్**

చొప్పదండి ప్రభాతవార్త:



కాంగ్రెస్ గ్యారంటి కార్డుతో రాష్ట్రంలోని బడగు బలహీన వర్గాల అభ్యున్నతి సాద్యమౌతుందని ఏఐసిసి ప్రధాన కార్యదర్శి కిష్టఫర్ తిలక్ అన్నారు. ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని 1వ వార్డులోని తోగరు మామిడికుంటలో కాంగ్రెస్ గ్యారంటీ కార్డును ప్రజలకు విడుదల చేసి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఆరునెలలలోపు మహాలక్ష్మి పథకం క్రింద ప్రతి మహిళాకు 2500 రూపాయల నగదును అందించడంతోపాటు గ్యాస్ సిలెండర్ 500 రూపాయలకు అందించి ఆర్టిసి బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం ఉంటుందని అన్నారు. రైతులకు భరోసా కల్పించే దిశగా ప్రతియేటా రైతులు, కౌలు రైతులకు పదిహేనువేల రూపాయలు, వ్యవసాయ కూలీలకు పన్నెండువేల రూపాయలు, వరిపంటకు ఐదువందల రూపాయల బోనస్‌ను అందిస్తామన్నారు. ప్రతి ఇంటికి గృహజ్యోతి పథకం క్రింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అందిస్తామని అన్నారు. ఇందిరమ్మా ఇండ్ల పథకం క్రింద ఇల్లు లేనివారికి ఇంటిస్థలం అందించి గృహ నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు అందిస్తామని అన్నారు. తెలంగాణ ఉద్యమకారులకు 2500 చదరపు గజాల ఇంటి స్థలాన్ని కేటాయిస్తామని తెలిపారు. యువత కోసం యువ వికాసం పథకం ద్వారా విద్యార్థులకు ఐదు లక్షల విద్య భరోసా కార్డును అందించడంతో పాటు తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చేస్తామన్నారు. చేయూత పథకం ద్వారా వృద్ధులకు వితంతులకు, వికలాంగులకు, గీతా కార్మికులకు, చేనేత కార్మికులకు, ఒంటరి మహిళలకు ప్రతినెల 4000 రూపాయలు పించన్‌ను అందిస్తామని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ భీమా పథకం ద్వారా పది లక్షల రూపాయల వరకు వైద్య సదుపాయాలను పొందవచ్చని అన్నారు. క్షేత్రస్థాయిలో ఈ కాంగ్రెస్ గ్యారంటీ కార్డును ప్రతి ఇంటింటికి అందిస్తామని తెలిపారు. రానున్న శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధరించాలని అన్నారు. ఈ పథకాలు ప్రస్తుతం తమిళనాడు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చొప్పదండి నియోజక వర్గ ఇంచార్జీ మేడిపల్లి సత్యం, కాంగ్రెస్ పార్టీ జిల్లా వర్కింగ్‌ప్రెసిడెంట్ కొమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అద్యక్షురాలు కర్ర సత్యప్రసన్న రెడ్డి, కరీంనగర్ పా ర్లమెంటు ఇంచార్జీ నాగిశేఖర్, కిసాన్ జిల్లా అద్యక్షులు పురం రాజేశం, పట్టణశాఖ అద్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్, తదితరులు పాల్గోన్నారు. అనంతరం 1వ వార్డులో కౌన్సిలర్ కొట్టె అశోక్ ఆద్వర్యంలో గడప గడపకు తిరుగుతూ కాంగ్రెస్ గ్యారంటీ కార్డును ప్రజలకు పంపిణి చేశారు.

# చొప్పదండి వార్త



## ఈనెల 20 నుండి చొప్పదండి ఎస్జిఎఫ్ మండల స్థాయి క్రీడా ఎంపిక పోటీలు

చొప్పదండి ప్రభాతవార్త:



ఈ నెల 20 నుండి 22 వరకు చొప్పదండి మండల స్థాయి పాఠశాల విద్యార్థుల క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంఇఒ అంబటి వేణుకుమార్ మండల కార్యదర్శి ఆర్ రాజ్‌కుమార్ తెలిపారు. ఈ క్రీడల్లో కబడ్డీ కోకో వాలీబాల్ అథ్లెటిక్స్ అండర్ 14, అండర్ 17 బాల బాలికలకు నిర్వహిస్తామని తెలిపారు. చొప్పదండి బాలుర ఉన్నత పాఠశాలలోని క్రీడా మైదానంలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అండర్ 14 సంవత్సరాల లోపు క్రీడాకారులు జనవరి 1,2010 అండర్ 17 సంవత్సరాల లోపు క్రీడాకారులు జనవరి 1 2007 నుండి జన్మించి ఉండాలనిఅన్నారు. అర్హులైన బాలికలు చొప్పదండి మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు విద్యా సంస్థల్లో ప్రస్తుతం చదువుతూ ఉండాలి. ఈ క్రీడలలో పాల్గోన్న విద్యార్థులు తమ తమ పాఠశాల నుండి పుట్టిన తేది విద్యార్హత దృవీకరన పత్రాలతో ఉదయం 10 గంటలకు రావల్సి ందిగా కోరారు. ఈ నెల 20 అండర్ 14, అండర్ 17 బాలురకు కబడ్డీ కోకో, వాలిబాల్ 21న, అండర్ 17, అండర్ 17 బాలికలకు కబడ్డీ కొకొ వాలీబాల్ 22న అండర్ 14 అండర్ 17 బాల బాలికలకు అథ్లెటిక్స్ ఎంపిక పోటీలునిర్వహించబడునని తెలిపారు. మండల స్థాయి క్రీడల్లో చూపిన ప్రతిభ ఆదారంగా క్రీడాకారులను జిల్లా స్థాయిలో జరిగే క్రీడలకు ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. పోటీల వివరాలకై మండల ఎస్‌జిఎఫ్ సెక్రటరీ ఆర్ రాజ్‌కుమార్ 9491470797 నెంబరును సంప్రదించాలని తెలిపారు.

## కార్యదర్శి రవీందర్‌కు ప్రజా ప్రతినిధుల ఘన నివాళి

గంగాధర ప్రభాతవార్త:



ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కాచిరెడ్డిపల్లి గ్రామ పంచాయితీ కార్యదర్శి మేర్జ రవీందర్‌కు మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు మంగళవారం ఘనంగా నివాళులు అర్పించారు. ఎంపిడిఒ, ఎంపిఒ, పంచాయితి కార్యదర్శులు, సర్పంచ్‌లు, ఆఫీస్ స్టాఫ్ నివాళులు అర్పించారు. అనంతరం వారి సేవలను కొనియాడారు.

## ఈత చెటలను తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలి

రామడుగు ప్రభాతవార్త:



మండలంలోని చిప్పకుర్తి గ్రామంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా ఐదు సంవత్సరాల క్రితం నాటిన ఈత మొక్కలను రాత్రికి రాత్రి మట్టి మాఫియా నిర్వాహకులు తొలగించారని చిప్పకుర్తి గ్రామ గౌడ సంఘం సభ్యులు మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎక్సైజ్ శాఖ అధికారులకు పిర్యాదు చేశారు. దీంతో ఎక్సైజ్ శాఖ అధికారులు ఎక్సైజ్ స్వప్న, కానిస్టెబుళ్ల శ్రీలత, స్వప్న, ప్రశాంత్ సాయంత్రం చిప్పకుర్తి గ్రామానికి చేరుకుని తొలగించిన ఈత మొక్కలను పరిశీలించి పంచానామా చేశారు. అనంతరం గౌడసంఘం సభ్యులు మాట్లాడుతూ వరద కాలువ వెంబడి ఉన్న మొరం కోసం జేసిబిలతో 1000 నుండి 1200 వందల ఈత చెట్లని పూర్తిగా తొలగించి గీత కార్మికులకు ఈత వనం లేకుండా చేసి తమకు అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయం తెలుసుకున్న గౌడ సంఘం సభ్యులు యువకులు మట్టి మాఫియా నిర్వాహకులను ప్రశ్నించగా గౌడ సంఘం సభ్యులను జేసిబి డ్రైవర్లు బెదిరింపులకు గురి చేశారని ప్రభాతవార్తకు తెలిపారు. ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ అధికారులు స్పందించి ఈత చెట్లను తొలగించిన వారిపై చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## స్పోర్ట్స్ స్కూల్‌కి ఎంపికైన విద్యార్థికి అభినందనలు

చొప్పదండి ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటి ఆద్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ స్కూల్ ఎంపిక పోటీలలో అదిలాబాద్ స్పోర్ట్స్ స్కూల్‌కి కరీంనగర్ జిల్లా తరుఫున పాల్గోన్న ఏ. అక్షిత (5వ) ప్రాథమిక పాఠశాల రామలింగయ్యపల్లి ఎంపికయ్యారని జడ్పీహెచ్ఎస్ బాలుర చొప్పదండి స్కూల్ కాంప్లెక్స్ ఫిజికల్ డైరెక్టర్ కొమురోజు కృష్ణ తెలిపారు. జడ్పీహెచ్ఎస్ బాయ్స్ చొప్పదండి స్కూల్ కాంప్లెక్స్ లో నిర్వహించిన 15 రోజులు శిక్షణ శిభిరంలో పాల్గోన్నఎ. అక్షిత మండల స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి పోటీలలో చక్కటి ప్రతిభ క నబర్చి అదిలాబాద్ స్పోర్ట్స్ స్కూల్‌కు ఎంపిక కావడం జరిగిందని అన్నారు. ఎంపికైన అక్షితను శిక్షణ ఇచ్చిన పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కోమురోజు కృష్ణ, ప్రోత్సహించిన ప్రాథమిక పాఠశాల రామలింగయ్యపల్లి ప్రధానోపాధ్యాయులు గుర్రాల శ్రీనివాస్ రెడ్డి, ఎ. ఆనిల్ కుమార్ రెడ్డిలను జడ్పీహెచ్ఎస్ బాలుర స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వైద్యులు రాజిరెడ్డి అభినందిస్తూ విద్యార్థినికి జ్ఞాపిక అందజేశారు. పాఠశాల ఉపాధ్యాయులు స్పోర్ట్స్ స్కూల్‌కి ఎంపికైన అక్షయకు అభినందనలు తెలిపారు.

## పెండింగ్ పనులు పూర్తి చేయాలి

**- సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే సుంకె**

గంగాధర ప్రభాతవార్త:



నియోజకవర్గంలో బిల్డింగ్ పనులను అధికారులు వెంటనే పూర్తి చేయాలని చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు. ఈ మేరకు మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో రోడ్లు భవనాలశాఖ, పంచాయితీరాజ్‌శాఖ, మిషన్ భగీరథ, సాంఘిక సంక్షేమశాఖ అధికారులతో ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. రోడ్లు, బ్రిడ్జిలు డబుల్ రూమ్ ఇండ్లు, కుల సంఘ భవనాల గురించి అధికారులను అడిగితెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల సంబందించిన అధికారులు పాల్గోన్నారు. వారికి దిశా నిర్దేశం చేశారు.

## పర్యావరణ పరిరక్షణకే మట్టినాయకులు

మల్యాల, ప్రభాత వార్త:



వినాయక చవితి వేడుకల సందర్భంగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వినోద్ కుమార్ మట్టి వినాయక ప్రతిమలను మల్యాలలోని డిఆర్ఎస్ నాయకులకు పంపించారు. ఈ మేరకు మండల కేంద్రంలో వినాయక చవితి రోజు 300 మందికి మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణ కోసమే ప్రత్యేకించి వినోద్ కుమార్ మండలానికి పంపించిన ప్రతిమలను పంపిణీ చేస్తున్నట్లు నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మిట్టపల్లి సుదర్శన్, జడ్పిటిసి కొండపలకల రామ్‌మోహన్ రావు, టిఆర్ఎస్ అధ్యక్షులు జనగం శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ లు ముత్యాల రామలింగ రెడ్డి, సాగర రావు, రైతు బంధువు అధ్యక్షులు రాజేశ్వర్ రెడ్డి, మార్కెట్ కమిటి ఉపాధ్యక్షులు ఆసం శివ కుమార్ పాల్గొన్నారు.

## మహిళా బిల్లు కోట్లాడి సాధించిన ఎమ్మెల్సీ కవిత

చొప్పదండి ప్రభాతవార్త:

డిల్లీలో నిర్వహించిన పార్లమెంటు ఉభయ సభల్లోని సంయుక్త సమావేశంలో ఎమ్మెల్సీ కవిత మహిళా రిజర్వేషన్‌పై పోట్లాడి మహిళా బిల్లును సాధించిన ఎంపిపి చిలుక రవీందర్ అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవితకు కృతజ్ఞతలు తెలిపి ఆయన మాట్లాడారు. పోట్లాడి సాధించిన కల్వకుంట్ల కుటుంబానికి కొత్తేమి కాదని నాడు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను కూడా ఫనంగా పెట్టి తెలంగాణను కెసిఆర్ సాధించారని అన్నారు. ఈ సందర్భంగా వారు చేసిన కృషి వల్లనే మహిళా బిల్లు ఆమోదం పొందిందని అన్నారు.

# ఆన్‌డ్యూటీలో ఫ్రీగా తిరుగే దానిపై చర్యలు

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణిలో గుర్తింపు సంఘం కాలపరిమితి ఏనాడో ముగిసిందని, అనధికారికంగా కొన సాగుతూ నాయకత్వం చలాయిస్తున్నారని ఈ విధానం సరైంది కాదని కార్పొరేట్ అధికారులు చెప్పడమే కాకుండా సెప్టెంబర్ 11న హైదరాబాద్ లో డిప్యూటీ చీఫ్ లేబర్ కమీషనర్ వద్ద అన్ని యూనియన్‌లతో జరిగిన చర్చల్లో కూడా ఎన్నికలు జరిగేంత వరకు అన్ని యూనియన్‌లు సమానమేనని ప్రకటించారని, ఆరేండ్లు కావస్తున్న అదే తంతు జరుగుతున్నందున యాజమాన్యం దృష్టికి తీసుకు వచ్చిన ఇప్పటి వరకు ఎలాంటిచర్యలు లేవని జిడికె 1వ ఇంక్లయిన్‌కు చెందిన జాతీయ కార్మిక సంఘాల నాయకులు



మానాల శ్రీనివాస్, దాసరి సురేష్, జనగామ రాజేశం, జి.నర్సింహులు, రాంచందర్‌లు ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. మంగళవారం జిడికె 1వ ఇంక్లయిన్ మెనేజర్‌కు వినతి పత్రం ఇచ్చిన సందర్భంగా వారు మాట్లాడారు. టిబిజికెఎస్ 1వ ఇంక్లయిన్ ఫిట్ సెక్రటరీ ఉచిత మస్టర్‌పై విధులు నిర్వహించకుండా తిరుగుతూ సంస్థకు ఆర్థికంగా నష్టం చేస్తున్నారని వారు తెలిపారు. కనుక సింగరేణి యాజమాన్యం అతనిపై ఉచిత మస్టర్లు తీసు కోకుండా అండర్ గ్రౌండ్‌లో డ్యూటీ చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్య క్రమంలో ఎఐటియుసి ఆర్జీ 1 బ్రాంచి ఉపాధ్యక్షులు సంకే అశోక్, నాయకులు రాజేశంతోఓ పాటు జాతీయ కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతు సమన్వయ సమితి పట్టణ అధ్యక్షునికి పరామర్శ

వేములవాడ, ప్రభాతవార్త.



అనారోగ్యంతో బాధ పడుతూ ఇటీవల బైపాస్ సర్జరీ చేయించుకొని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న రైతు సమన్వయ సమితి వేములవాడ పట్టణ అధ్యక్షుడు లైశెట్టి మల్లేశంను వేములవాడ నియోజక వర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మినర్సింహ రావు పరామర్శించారు. మల్లేశంతో మాట్లాడి ప్రస్తుత ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పి వైస్ చైర్మన్ తీగల రవీందర్ గౌడ్, మున్సిపల్ కౌన్సెలర్ ఇప్పాపూల అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

కాగజ్‌నగర్, ప్రభాతవార్త :

కాగజ్‌నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో మంగళవారం విద్యాశాఖ సమగ్రశిక్షలో కాంట్రాక్టు పద్ధతిన విధులు నిర్వహిస్తున్న తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం సభ్యులు ఎమ్మెల్యే కోనేరు కోనప్పకు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్షా ఉద్యోగులు మాట్లాడుతూ మాకు అన్ని రకాల అర్హతలు ఉన్నప్పటికి నేటి వరకు మేటు ఉద్యోగ భద్రతలకు నోచుకోలేదని, వేరే రాష్ట్రాలలో నిమిమం టైం స్కేల్ ఇస్తున్నారని అన్నారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం పే స్కేలు ఇవ్వాలని, ప్రతీ ఉద్యోగికి జీవిత భీమా మరియు ఆరోగ్య భీమా, విద్యాశాఖ నియమాల్లో వేయిటేజి



కల్పించుటకు తదితర సమస్యలు పరిషక్రించాలని వినతిపత్రం ద్వారా కోరినట్లు వారు తెలిపారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే పై అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరించే విధంగా చేస్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## మూడపల్లి సర్పంచ్‌ను పరామర్శించిన చల్మెడ

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం మూడపల్లి గ్రామ సర్పంచ్ చిలుక అంజిబాబు గుండెకు సంబంధిత సర్జరీ చేయించుకొని ఇంటో ్ల విశ్రాంతి తీసుకుంటుండగా, సర్పంచ్ చిలుక అంజిబాబును వేములవాడ నియోజక వర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మినర్సింహ రావు మంగళవారం పరా మర్శించారు. ఈ సందర్భంగా అంజిబాబు ఆరోగ్య వివరాలు అడిగి తెలుసు కున్నారు. డాక్టర్ల సూచనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాఘవ రెడ్డి, తీగల రవీందర్ గౌడ్, బైరగోని రమేష్ తదితరులున్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం

### ... జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు

కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :



ఆపదలో ఉన్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగపడుతుందని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జడ్పి వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు అన్నారు. సోమవారం కాగజ్‌నగర్ మండలంలోని ఈస్‌గాం గ్రామానికి చెందిన నందిపేట వెంకటేష్ అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొంది సీఎం రిలీఫ్ ఫండ్‌కు కోసం దరఖాస్తు చేసుకోగా ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సహకారంతో మంజూరైన 60 వేల రూపాయల చెక్కును ఎమ్మెల్యే నివాసంలో జిల్లా జడ్పి వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు లబ్దిదారుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా జడ్పి వైస్ చైర్మన్ మాట్లాడుతూ అనారోగ్య బారిన పడతున్న వారికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందించడం ద్వారా ప్రభుత్వం వారికి భరోసాగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈస్‌గాం సర్పంచ్ బోట్లకుంట మల్లేష్, ఎంపిటిసి కుమార్, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకుల ప్రతిమల పంపిణి

ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :



మున్నూరుకాపు పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో మట్టి వినాయకుల ప్రతిమలను ఉచితంగా పంపిణి చేశారు. వినాయక చవితిని పురస్కరించుకొని సోమవారం జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌక్, వివేకానంద చౌక్‌ల ఎదుట పంపిణి చేశారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు మిట్ట వెన్న, పద్మశాలీ సంఘం జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు సతీష్ బాబులు మాట్లాడుతూ మట్టి వినాయకులను పంపిణి చేసి పర్యావరణ పరిరక్షణలో పాలు పంచుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. పీఓపి రసాయన రంగులతో తయారు చేసిన విగ్రహాలతో హాని జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు, పద్మశాలీ సంఘం నాయకులు పొలంపల్లి గణపతి, గడ్డల సురేష్,అనిశెట్టి సదశివ్, మనికొండ వెంకటేష్, అడప సతీష్, కుందారపు గోపాల్, మెకార్తి శ్రీను, సైదం సురేష్, శ్రీకాంత్, లింగయ్య,వేణుగోపాల్, సునిత, మంగ, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన కొలుదీరిన గణనాథులు

కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :

వినాయక చవితి పర్వదినం సందర్భంగా కా గ జ్ న గ ర్ మండలంలోని గ్రామ గ్రామాన గణనాథులు కొ లు వై య్యా డు. మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయక చవితి సందర్భంగా



గ్రామాల్లో యువకుల, కుల సంఘ పెద్దలు, ప్రజా ప్రతినిదుల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో వినాయకుని విగ్రహ ప్రతిష్టాపన చేశారు. జై బోలో గణేష్ మహరాజ్ కి జై నినాదాలతో గ్రామాలు మార్మోగింది. కాగజ్‌నగర్ మండలంలోని చింతగూడ గ్రామ పంచాయతీ కార్యా లయంలో శ్రీ సాయి గణేష్ మండపంలో విద్యార్థి ఆకారంలో కొలువు దీరిన వినాయకుడు ఎంతో ఆకర్షణగా నిలిచింది. ఊరేగింపుగా వినాయకుడిని తీసుకొచ్చి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రతిష్టించారు. అనంతరం గ్రామస్థులు ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి నికూరె నాగేందర్, కమిటి సభ్యులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## చింతగూడలో మట్టి వినాయక విగ్రహాల పంపిణి

కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :

వినాయక చవితిని పురస్కరించుకుని సోమవారం కాగజ్‌నగర్ మండలం లోని చింతగూడ గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యఆలయంలో గ్రామ సర్పంచ్ ఆత్రం సంజీవ్, మాజీ ఎంపిటిని నికూరె నాగేందర్‌లు గ్రామస్థులకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మట్టి వినాయకుడిని ప్లాస్టర్ ఆఫ్ పారీసన విగ్రహాలతో పాటు వివిధ రంగులు అద్దిన విగ్రహాలు పర్యావరణానికి హాని కలిగిస్తాయని అన్నారు. ప్రజలంతా మట్టి వినాయక ప్రతిమలనే ఉపయోగించి పూజలు చేయా లని కోరారు. పర్యావవరణ పరిరక్షణ సామాజిక బాధ్యతగా భావించాలని అన్నారు. అనంతరం గ్రామస్థులకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కారోబార్ మహేష్, గ్రామస్థులు పాల్గొన్నారు.



## వాడవాడలా కొలువుదీరిన వినాయకులు

ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :

వినాయక చవితిని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలో గణపతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పలు వీధుల్లో వెలిసిన గణేష్ మండపాల్లో న రపజలు భక్తి శ్రద్ధలతో గణేశునికి ప్రత్యేక పూజలు చేశారు. పూజల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. పట్టణంలోని పలు వీధుల్లో ఏర్పాటు చేసిన మండపాలను నిర్వాహకులు అందంగా అలంకరించారు. మండపాల్లో కొలువుదీరిన వినాయకుడిని తొమ్మిది రోజుల పాటు పూజలు నిర్వహించనున్నారు. వినాయకులను దర్శించడానికి పట్టణ ప్రజలు భారీగా తరలివచ్చారు.

# గౌడ కులం సంక్షేమాన్ని మ్యానిఫెస్టోలో చేర్చండి

## - కాంగ్రెస్ మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్‌కు వినతి

మంథని - ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో గౌడ సామాజిక వర్గాలకు ప్రభుత్వం పరంగా సంక్షేమం అందేవిధంగా కాంగ్రెస్ పార్టీలో మ్యానిఫెస్టోలో గౌడ కులం సంక్షేమాన్ని చేరా ్చలని కోరుతూ మంగళవారం టిపిసిసి మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు గౌడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి మాచిడి రవితేజగౌడ్ వినతి పత్రం అందించారు. రాష్ట్రంలోని గౌడ జనాబాను దృష్టిలో ఉంచుకుని వారి సంక్షేమం కోసం పలు అంశాలను మ్యానిఫెస్టోలో చేరా ్చలని ఆయన కోరారు. రాష్ట్రంలోని ప్రతి గీతాకార్మిక సొసైటీకి సర్దార్ పాపన్న భవన నిర్మాణంకు నిదులు కేటాయించాలని, వృత్తి ప్రమాదాల నివారణకు ఆధునిక యంత్రాలను ఇవ్వాలని, గ్రామంలో టిఎఫ్‌టి ఉంటే 5ఎకరాలు సొసైటీలకు 10ఎకరాల భూమి ప్రభుత్వం కొనుగోలు చేసి తాటి ఈత వనాలకు ఉచితంగా కేటాయించాలన్నారు. వృత్తిరీత్యా చెట్టుపైనుండి పడి మృతిచెందిన వారికి రూ.10లక్షలు ఎక్స్‌గ్రేషియా



చెల్లించాలన్నారు. వైన్‌షాపు టెండర్లలో 50శాతం రిజర్వేషన్ గౌడ కులస్థులకు కేటాయించాలన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం పేరుతో తాటి ఈత చెట్లను నరికివేసే వారిపైన పీడీ యాక్టు పెట్టే విధంగా చట్టం తీసుకరావాలన్నారు. గౌదవిద్యార్థులు పై చదువుల నిమిత్తం ఇతర దేశాలకు వెళ్లేవారికి ప్రభుత్వ పరంగా ఆదుకోవాలన్నారు. ఈ అంశాలను మ్యానిఫెస్టోలో పెట్టేవిధంగా చూడాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో కెక్కెర్ల సందీప్‌గౌడ్, ఆరెల్లి కిరణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గణపతి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపైన ఉండాలి

మంథని - ప్రభాతవార్త

విఘ్నేశ్వరుని ఆశీస్సులు మంథని నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరిపైన ఉండాలని అందరు సంతోషంగా ఉండాలని ఏఐసిసి కార్యదర్శి మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు అన్నారు. మంగళవారం మంథని పట్టణంలోని రావులచెరువు కట్ట వీధిలోని హనుమాన్ దేవాలయంలో వేదపండితుల ఆధ్వర్యంలో నిర్వహించిన గణపతి హోమంలో ఆయన పాలొ ్గన్నారు. ఈ సందర్భంగా ఆయన గణపతి ప్రత్యేక హోమంలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణపతి దేవుని ఆశీస్సులతో అందరు సంతోషంగా ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డిసిసి అద్యక్షుడు ఐత ప్రకాశ్‌రెడ్డి, బ్లాక్



కాంగ్రెస్ అద్యక్షుడు తొట ్ల తిరుపతి యాదవ్, మండల కాంగ్రెస్ అద్యక్షుడు అయిలి ప్రసాద్,వర్కింగ్ ప్రసిడెంట్ బూడిద శంకర్, జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి, మండల ప్రచార కన్వీనర్ ఒడ్నాల శ్రీనివాస్, డిసిసి మహిళా కార్యదర్శి అయేషా ఫాతి మా ఆరిఫ్, నాయకులు పేరవేన లింగయ్యయాదవ్, కుడుదుల వెంకన్న, పార్వతి కిరణ్, చంద్రు రాజమల్లు, ఎరుకల ప్రవీణ్, మంథని సత్యం, మద్దెల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధల మధ్య మండపాలలో కొలువుదీరిన గణనాథులు

ఓదెల, ప్రభాత వార్త:

గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రజలు ప్రశాంతమైన, శాంతియుత వాతావరణంలో ఎవరికి ఇబ్బంది కలగకుండా నిర్వహించుకోవాలని ఓదెల మండల ఎస్ఐ ఎన్. శ్రీధర్ అన్నారు. సోమవారం భక్తిశ్రద్ధల మధ్య గణనాథుడు మండపాలకు చేరుకుని భక్తుల చేత ప్రత్యేక పూజలు అందుకున్నారు. ఉదయం నుండి వినాయక విగ్రహాలను వివిధ గ్రామాలకు మండప నిర్వహకులు ఉత్సవ కమిటి సభ్యులు వినాయకులను భక్తిశ్రద్ధలతో వివిధ గ్రామాలలోని వివిధ వార్డులకు డప్పుచప్పుళ్ళతో ఆ స్వామివారిని తీసుకుని ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా వినాయక మండపాల్లో స్వామివారిని ప్రతిష్టించి ప్రజలు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఓదెల మండలంలోని శ్రీ భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామి ఆలయంలో ఆలయ ఈవో బి. సదయ్య గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఎన్. శ్రీధర్ మాట్లాడుతూ ఎదుటి వారికి ఇబ్బంది కలగకుండా వినాయక ఉత్సవాలను సామరస్యంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని ముఖ్యంగా మండపాల వద్ద విద్యుత్ ఏర్పాట్లను జాగ్రత్తగా చూసుకోవాలని, అలాగే డిజె సౌండ్ సిస్టంను వాడకూడదని, వివాదాస్పద రికార్డింగ్ లు వేయకూడదని ఆయన వినాయక మండపాల



ఇంచార్జీలకు సూచించారు. అందరూ కూడా రాజకీయాలకు అతీతంగా ప్రశాంతమైన వాతావరణంలో నవరాత్రోత్సవాలు జరుపుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు. ఎవరు కూడా మండపాల వద్ద వ్యక్తిగత దూషణలకు పోకుండా అందరూ కలిసి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలని, ఎక్కడైన ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన తెలిపారు. నిబంధనలు ఎవరు ఉల్లంఘించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఆయన ఈ సందర్భంగా మండపాల ఇంచార్జీలకు తెలిపారు.




# మంథని పట్టణంలో వినాయక మండపాలను దర్శించిన ఎమ్మెల్యే

మంథని - ప్రభాతవార్త



వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మంథని పట్టణంలో వివిధ ప్రాంతంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను మంగళవారం ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని తమ్మిచెరువుకట్ట, మందాట, లక్ష్మినారాయణస్వామి దేవాలయంతో పాటు పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహాలను ఆయన సందర్శించి పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖని ప్రాంతంలో భారీ ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమంలో సిడబ్ల్యూసి సభ్యురాలు అల్కలాంబ, డిసిసి అధ్యక్షులు రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ నాయకత్వం వహించారు. ఇంకా ఈ ర్యాలీలో మున్సిపల్ కార్పొరేటర్ మహాంకాళి స్వామి, ముస్తాఫా, గాదం విజయానంద్, పెద్దెల్లి తేజశ్విని ప్రకాష్, సనా ఫక్రుద్దీన్, నాయకులు కాల్వ లింగస్వామి, గాదం నందు, టి.యుగేంధర్, నగునూరి రాజు, పాతపల్లి రవి యాదవ్, గట్ల రమేష్ తదితరులున్నారు.

# కాంగ్రెస్ పార్టీ పథకాలతో బిఆర్ఎస్ కుప్పకూలుతుంది

## పేదలకు గ్యారంటీ ఇచ్చిన సోనియమ్మ

గోదావరిఖని, ప్రభాతవార్త.

కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియా గాంధీ హైదరాబాద్ తుక్కుగూడలో జరిగిన భారీ బహిరంగ సమావేశంలో పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు మీకు అండగా మేము ఉంటామని, అన్ని రకాల గ్యారెంటీ ఇచ్చారని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ సభ్యురాలు అల్కలాంబ తెలిపారు. ఆదివారం నాడు బహిరంగ సభ అనంతరం ఆమె సోమవారం నాడు గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు అత్యవసరం అయిన అన్ని సమస్యలను పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నామని ప్రకటించారని వివరించారు. ప్రధానంగా ఆరు అంశాలపై సోనియా గాంధీ హామీ ఇవ్వడంతో ఆ ఆరు ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని, ఆరు హామీలపై ఆమె గ్యారెంటీ ఇచ్చారని ఆమె అన్నారు. ఇందులో మొదటిదిటి మహిళలకు అత్యంత ఉపయోగపడే మహాలక్ష్మి పథకం అని, ఈ పథకంలో ఒక్కొక్క మహిళకు ప్రతి నెల 2500 రూపాయలు వస్తుందని, 500 రూపాయలకే వంట గ్యాస్ వస్తుందని, అలాగే ఆర్టీసీ బస్సులలో మహిళలందరికీ ఉచిత ప్రయాణం అని ఆమె తెలిపారు. రెండవది గృహ జ్యోతి పథకం అని, ఈ పథకం కింద ప్రతి ఇంటికి 200 యూనిట్ల కరెంట్ పూర్తిగా ఉచితంగా ఇస్తారని, ఇక మూడవది ఇందిరమ్మ ఇండ్ల పథకం ఈ పథకంలో ఇండ్లు లేని వారందరికీ సొంత ఇండ్లు నిర్మాణం పూర్తి చేసి ఇస్తారని, నాలుగవది యువ వికాసం పథకంలో విద్యార్థులకు 5లక్షల రూపాయల భరోసా ఇస్తారని, ప్రతీ విద్యార్థికి 5లక్షల రూపాయల భరోసాతోపాటు ప్రతి మండలానికి ఒక ఇంటర్నెట్ కాలేజీ ఏర్పాటుచేస్తారని, ఇక రైలు భరోసా ఈ భరోసా కింద ప్రతీ ఎకరాకు 15వేల రూపాయలు చెల్లిస్తారని, ఇక ఆరవది చేయూత పెన్షన్ ప్రతి నెల 4వేల రూపాయలు, ఆరోగ్య శ్రీ పథకం 10లక్షల రూపాయల పరిమితి పెంచుతారని అల్కలాంబ తెలిపారు.

### తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేరలేదు: మక్కాన్‌సింగ్

తెలంగాణ రాష్ట్రం కోసం దాదాపు అరవై సంవత్సరాలు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ కేవలం ఒకే కుటుంబానికి బంగారు తెలంగాణ



చేస్తుందని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. పది సంవత్సరాలలో కుటుంబ పాలన పెరిగిందని, ఆయన అన్నారు. రాష్ట్ర ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని నిర్ణయం తీసుకున్నారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, ఎస్సీ, బిసి, మహిళా, మైనారిటీ, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ సోషల్ మీడియా కో ఆర్డినేటర్, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్డు మార్గాలకు మరమ్మత్తులు , లైటింగ్ ఏర్పాటు చేయాలని ధర్నా

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

సింగరేణిలో గుర్తింపు సంఘం కాలపరిమితి ఏనాడో ముగిసిందని, అనధికారికంగా కొనసాగుతూ నాయకత్వం చలాయిస్తున్నారని ఈ విధానం సరైంది కాదని కార్పొరేట్ అధికారులు చెప్పడమే కాకుండా సెప్టెంబర్ 11న హైదరాబాద్‌లో డిప్యూటీ చీఫ్ లేబర్ కమీషనర్ వద్ద అన్ని యూనియన్‌లతో జరిగిన చర్చల్లో కూడా ఎన్నికలు జరిగేంత వరకు అన్ని యూనియన్‌లు సమానమేనని ప్రకటించారని, ఆరేండ్లు కావస్తున్న అదే తంతు జరుగుతున్నందున యాజమాన్యం దృష్టికి తీసుకు వచ్చిన ఇప్పటి వరకు ఎలాంటిచర్యలు లేవని జిడికె 1వ ఇంక్లయిన్‌కు చెందిన జాతీయ కార్మిక సంఘాల నాయకులు మానాల శ్రీనివాస్, దాసరి సురేష్, జనగామ రాజేశం, జి.నర్సింహులు, రాంచందర్‌లు ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. మంగళవారం జిడికె 1వ ఇంక్లయిన్ మెనేజర్‌కు వినతి పత్రం ఇచ్చిన సందర్భంగా వారు మాట్లాడారు. టిబిజికెఎస్ 1వ ఇంక్లయిన్ ఫిట్ సెక్రటరీ ఉచిత మస్టర్‌పై విధులు నిర్వహించకుండా తిరుగుతూ సంస్థకు ఆర్థికంగా నష్టంచేస్తున్నారని వారు తెలిపారు. కనుక సింగరేణి యాజమాన్యం అతనిపై



ఉచిత మస్టర్లు తీసుకోకుండా అండర్ గ్రౌండ్‌లో డ్యూటీ చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి ఆర్జీ 1 బ్రాంచి ఉపాధ్యక్షులు సంకే అశోక్, నాయకులు రాజేశంతోఓపాటు జాతీయ కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గోవింద రాజుల స్వామి వారి సేవలో ఆది శ్రీనివాస్

**చందుర్తి, ప్రభాతవార్త.**

వేములవాడ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ బాధ్యులు, రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ తన పుట్టిన రోజు సందర్భంగా చందుర్తి మండలంలోని సనుగుల గ్రామంలో గల శ్రీ గోవింద రాజుల స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యకర్తలు, అభిమానులు కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మర్రిగడ్డ సర్పంచ్ నేతికుంట జలపతి, నాయకులు ముస్కు ముకుంద రెడ్డి, ఏగోళం శ్రీనివాస్, బొంతల సురేందర్ రావు, జవ్వాజి నాగరాజు, ఉప సర్పంచ్ ఫృథ్వీ, సోషల్ మీడియా కోఆర్డినేటర్ అజ్మీరా గణేష్, రాధారపు రాజు, బొల్లిపల్లి నాగయ్య, బొడిగే అనిల్, పోలాస



నాగరాజు, గొట్టే నవీన్, సాయి, పల్లి సత్తయ్య, బొల్లిపల్లి చిరంజీవి, వార్డు సభ్యులు చింతలపల్లి తిరుపతి రెడ్డి, మారు మధు సూదన్ రెడ్డి, ఎండి.ముస్తాఫా, మారుపాక మధు, శ్రీరాముల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తి మృతి

**ధర్మపురి,ప్రభాతవార్త :**



ధర్మపురి మండలానికి చెందిన కొదురుపాక శ్రీనివాస్,కొంతకాలం నుండి అనారోగ్యంతో భాదపడుతుండగా,జీవితంపై విరక్తి చెంది,ఈనెల 17న ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు.స్థానిక ఎస్సై దత్తాద్రి తెలిపిన వివరాలు ప్రకారం శ్రీనివాస్ కొంతకాలం నుండి అనారోగ్యంతో బాధపడుతుండగా ఈనెల 17న బ్లేడుతో మెడపై కోసుకున్నాడు.కుటుంబ సభ్యులు గమనించి వెంటనే జగిత్యాలలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించాడు.మృతుడికి భార్య గతంలో మరణించగా మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై దత్తాద్రి తెలిపారు.

# షీటీం కార్యక్రమంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**

జిల్లా ఎస్పీ భాస్కర్ ఆదేశాల మేరకు మంగళవారం ధరూర్ ప్రభుత్వ హైస్కూల్‌లో షీటీం, ఎఎచ్‌టియు టీమ్ ఆధ్వర్య ంలో విద్యార్థినిలకు అవగా హన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్బంగా జిల్లాలో మహిళలు హక్కు లు,రక్షణకు షీటీం ప్రత్యేకంగా పనిచేస్తుందని షీటీం పనిచేసే విధానాలు విద్యార్థినిలకు వివరించారు.సేఫ్టీ సెక్యూరిటీ,గుడ్ టచ్ బ్యాడ్ టచ్,చిల్డ్ మ్యారెజ్,డయల్ 100,సామాజిక మాధ్యమాలైన ఫేస్‌బుక్,ఇన్స్టాగ్రామ్,వాట్సాప్ తదితర అంశాలపై అవగాహన కలిగించారు.విద్యార్థినిలకు ఏదైనా సమస్య ఉంటే నిర్భయంగా షీటీం టోల్ ఫ్రీనెంబర్ 8712670783ని సంప్రదించాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో షీటీం ఎస్సై వెంకటేశ్వర్లు,ఎఎస్సై వాలీబెగ్,మహిళా కానిస్టేబుల్స్,ఉపాధ్యాయులు,విద్యార్థినిలు పాల్గొన్నారు.





# ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక

**చందుర్తి, ప్రభాతవార్త.**



చందుర్తి మండలం సనుగుల గ్రామానికి చెందిన వార్డు సభ్యులు చింతలపల్లి తిరుపతి రెడ్డితోపాటు మధుసూదన్ రెడ్డి, ఎండి.ముస్తాఫా, మారుపాక మధు, శ్రీరాముల సంతోష్‌తోపాటు పలువురు యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరగా, వారికి రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ కాంగ్రెస్ జెండాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బొంత సురేందర్ రావు, ఎగోలం శ్రీనివాస్, జవ్వాజి నాగరాజు, ఉప సర్పంచ్ ఫృథ్వీ, అజ్మీరా గణేష్, రాధారపు రాజు, నాగయ్య, అనిల్, నాగరాజు, నవీన్, సత్తయ్య, సాయి, చిరంజీవి తదితరులున్నారు.

# ఘనంగా వినాయక చవితి వేడుకలు

**ధర్మపురి,ప్రభాతవార్త :**

ధర్మపురి మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయక చవితి పండుగ వేడుకల్ని భక్తులు ఘనంగా నిర్వహించారు.గణేష్ భక్త మండలి సభ్యులు గత కొన్ని రోజుల నుండి వినాయక చవితి వేడుకల కోసం గణేష్ మం డపాలతో పాటు వివిధ ఏర్పాట్లు పూర్తి చేసుకోగా,సోమవారం గణేష్ విగ్రహాలను మండపాల్లో ప్రతిష్టించారు.ధర్మపురి మండల కేంద్రంలో కొందరు సోమవారం విగ్రహాలను ప్రతిష్టించగా మరికొందరు మంగళవారం ప్రతిష్టించారు.మంగళ వాయిద్యాలతో గణేష్ విగ్రహాలను ఊరేగింపుగా,గణనాథులు మండపాల్లో కొలువుదీరాయి.వేద పండితులు వేదమంత్రోత్సవాలతో గణపతి పూజ నిర్వహించగా భక్తులు ఉదయం నుండి రాత్రి వరకు గణపతి ఉత్సవాల్లో పాల్గొన్నారు.



# ధర్మపురి వార్త

# సిఎంపిఎఫ్ ట్రస్ట్ బోర్డు సభ్యులుగా కొత్తకాపు లక్ష్మారెడ్డి

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ట్రస్ట్ బోర్డు సభ్యులుగా బిఎంఎస్ జాతీయ నాయకులు, బొగ్గు పరిశ్రమల ఇన్‌ఛార్జి, జెబిసిసిఐ సభ్యులు కొత్తకాపు లక్ష్మారెడ్డి, ఎబికెఎంఎస్ ట్రెజరర్ ఆశీష్ మూర్తిలు నియమితులయ్యారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. బొగ్గు గని కార్మికులకు మెరుగైన చారిత్రాత్మకమైన ఒప్పందం 19శాతం మినిమం గ్యారెండెట్ బెనిఫిట్, 5శాతం కోల్ ఫీల్డ్ అలవెన్స్, 25శాతం అలవెన్సులు, 23 నెలల 11వ వేజ్‌బోర్డు ఏరియర్స్ సాధించడంలో వ్యూహాత్మకమైన కీలక భూమిక పోషించిన వారిని నియమితులవడం పట్ల సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య, ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్ అభినందనలు తెలిపారు.



# వేములవాడలో ఘనంగా వినాయక చవితి వేడుకలు



**వేములవాడ, ప్రభాతవార్త.**

వేములవాడ పట్టణంలో వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. వాడవాడలా వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు. అందంగా అలంకరించిన మండపాలలో జయ జయ ధ్వానాల మధ్య వినాయక ఉత్సవాలు నిర్వహించుకున్నారు. ప్రత్యేక రథం పైన వినాయకులను ఆట పాటలతో మండపాలకు చేర్చారు. అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహకులు, భక్తులు వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఏ వీధిలో చూసినా వినాయక మండపాలతో పట్టణమంతా భక్తి వాతావరణం వెల్లువెత్తుతోంది. వివిధ రూపాయల్లో గణనాథులు భక్తులకు దర్శనమిస్తున్నారు.

# టిబిజికెఎస్ గౌరవ అధ్యక్షురాలిని కలిసిన వర్కింగ్ ప్రెసిడెంట్

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

టిబిజికెఎస్ గౌరవ అధ్యక్ష ంరాలు, ఎమ్మెల్సీ కల్వ కుంట్ల కవితను టిబిజికెఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య మంగళవారం కలిశారు. ఈ మేరకు హైదరాబాద్‌లో కల్వకుంట్ల కవితను కెంగర్ల మల్లయ్య కలిసి పూలబొకే అందజేశారు. దేశంలో మహిళా బిల్లు సాధనకు ఉద్యమించి, పార్లమెంట్‌లో రూ పం దాల్చడంలో పాత్రను పోషించినందుకు కవితకు ఆయన అభినందనలు తెలిపారు.



# రాబోయే ఎన్నికలకు పగడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలి





**- స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**కరీంనగర్ ప్రభాతవార్త:** త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికలను పగడ్బందీగా నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లను చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి అన్నారు. మంగళవారం ప్రభుత్వ ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాలను ఆయన సందర్శించి అందులో ఏర్పాటు చేయనున్న స్ట్రాంగ్ రూమ్‌లను, కౌంటింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికల అనంతరం నియోజకవర్గాల వారీగా ఈవీఎంలను భద్రపరిచేందుకు స్ట్రాంగ్ రూమ్‌లు, ఓట్ల లెక్కింపు కోసం ఏర్పాటు చేసే కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లు పటిష్టంగా ఉండాలని అధికారులను సూచించారు. నియోజకవర్గాల వారిగా ఎంట్రి, ఎగ్జిట్ సమస్యలు తలెత్తకుండా ఉండాలని, భద్రత పరంగా తీసుకోవాల్సిన ఏర్పాట్లను గురించి అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. కౌంటింగ్ సజావుగా జరిగేలా ముందస్తు ప్రణాళికను సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిపి సుబ్బారాయుడు, అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్, ఆర్డిఓ కె.మహేశ్వర్, ఎస్ఆర్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ, టౌన్ ఎసీపీ నరేందర్, పోలీస్, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాలకు నెలవు - నిర్లక్ష్యానికి నిదర్శనం

**మెట్‌పల్లి రూరల్,ప్రభాతవార్త :** కోతకు గురైన గుంతలో టిప్పర్ ద్వారా మొరం పోస్తున్న సమయంలో బిటి రోడ్డు కూలడంతో టిప్పర్ ప్రమాదానికి గురైన సంఘటన మండలంలోని ఆత్మనగర్-ఆత్మకూర్ గ్రామాల ప్రధాన రహదారిపై మంగళవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే ఆగస్టు నెలలో కురిసిన భారీ వర్షాలకు ఆత్మకూర్ శివారులో నల్ల ఒర్రె వద్ద వంతెన పక్కన మట్టి కొట్టుకపోయి ప్రమాదకరంగా మారినా పట్టించుకునే వారు కరువయ్యారు. ఇట్టి విషయం వార్త దినపత్రికలో ప్రచురితం కాగా ప్రమాదాలు జరిగాక అధికారులు మెల్లగా తేరుకొని గుంతలు పూడ్చే కార్యక్రమం చేపట్టారు. ప్రమాదానికి నెలవుగా ఉన్న గుంతను పూడ్చే సమయంలో బిటి రోడ్డు కూలీ, టిప్పర్ వెనకభాగం అందులో కూరుకుపోయి ఒకవైపు వంగడంతో పెద్ద ప్రమాదం తప్పింది. తదనంతరం రెండు జెసిబిల సహాయంతో టిప్పర్‌ను అతికష్టం మీద బయటకు తీశారు.






## సంపద వనాలను పరిశీలించిన అదనపు కలెక్టర్



**గంభీరావుపేట, ప్రభాతవార్త:** గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలోని సంపద వనాలను జిల్లా అదనపు కలెక్టర్ గౌతమ్‌రెడ్డి మంగళవారం పరిశీలించారు. వనాలను సంరక్షించాలని సిబ్బందిని ఆదేశించారు. అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు తీసుకుని మొదటి సారి గ్రామానికి వచ్చిన సందర్భంగా అదనపు కలెక్టర్‌తో పాటు పీడీ శ్రీనివాస్‌లను గ్రామ సర్పంచ్ ఎడబోయిన రాజు వారిని సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్‌లతో పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

# పార్కు పనులు ఆపండి

**- మెట్ల చిట్టాపూర్ భూములపై హైకోర్టు స్టేటస్ కో**





**మెట్‌పల్లి రూరల్,ప్రభాతవార్త :** మండలంలోని మెట్ల చిట్టాపూర్ గ్రామంలోని సర్వే నెంబర్ 498,506లలో ప్రభుత్వం మొదలు పెట్టిన ఇండస్ట్రియల్ పార్క్ (ఇథనాల్ ఫ్యాక్టరీ, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్) పనులను వెంటనే ఆపి వేయాలని తెలంగాణ హైకోర్టు స్టేటస్ కో జారీ చేసినట్లు గ్రామానికి చెందిన పట్టాదారులు,తేజస నాయకులు మంగళవారం తెలిపారు. గత కొన్నిరోజులుగా తమ వ్యవసాయ భూములు తమకే దక్కాలని,న్యాయం కోసం హైకోర్టు మెట్లెక్కిన మెట్ల చిట్టాపూర్ రైతులకు తాజాగా హైకోర్టు ఆదేశాలు ఊరట కలిగించాయి. కోర్టు ఆర్డర్ ప్రకారం గ్రామంలోని 498,506 సర్వేనెంబర్లలో ఇక నుండి ఎలాంటి పనులు చేయవద్దని కోర్టు ఆదేశా పత్రాలతో తెలంగాణ జన సమితి,గ్రామ జెఎసి నాయకులు మెట్‌పల్లి సబ్ కలెక్టర్, తహశీల్దార్‌కు వేర్వేరుగా వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా తెలంగాణ జన సమితి రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షులు,కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ కంతి మోహన్‌రెడ్డి మాట్లాడుతూ మెట్ల చిట్టపూర్ శివారులోని సర్వే నెంబర్ 498,506లలో ఆప్రాంత నిరుపేద రైతులకు గత ప్రభుత్వాల హాయంలో భూ పట్టాలు పంపిణీ చేశారన్నారు. ఆనాటి నుండి నేటి వరకు ఆ భూములను సాగు చేసుకుంటున్న రైతులకు తెలియకుండానే అక్కడ ఇథనాల్ ఫ్యాక్టరీ, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు నెలకొల్పేందుకని నేటి ప్రభుత్వం పన్నాగం పన్నిందని,రైతులకు పంచిన భూములను తిరిగి తీసుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తుందన్నారు. బాధిత రైతుల పక్షాన వాదనలు విన్న హైకోర్టు తగు విచారణ జరిపి స్టేటస్ కో ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. తదుపరి తీర్పు ఇచ్చేంత వరకు అక్కడ ఎలాంటి ఫ్యాక్టరీ నిర్మాణ పనులు,భూముల సేకరణ పనులు నిలిపివేయాలని తెలంగాణ హైకోర్టు ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి రైతుల భూముల్లో ఇండస్ట్రియల్ పనుల్ని పూర్తి స్థాయిలో నిలిపివేసి ఇకనైనా రైతుల జోలికి రావద్దని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మాజీ ఎంపిపి తేలు ముత్తన్న,బహేజన గళం లింగంపెల్లి నరేష్, తెలంగాణ జన సమితి జిల్లా ప్రదాన కార్యదర్శి చింతకుంట శంకర్, యువజన సమితి జిల్లా అధ్యక్షులు కంతి రమేష్,మెట్‌పల్లి మండల అధ్యక్షుడు పసునూరి శ్రీనివాస్,విద్యార్థి జనసమితి రాష్ట్ర కార్యదర్శి తరుణ్, గ్రామ జెఎసి నాయకులు చింతకుంట దేవేందర్, పులి సంజీవ్, ఒడ్డన్న, గొర్రె భీమన్న, మెంగ సంజీవ్, నర్సయ్య, మహిళా రైతులు, బాధిత రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలను ఉన్నతంగా తీర్చిదిద్దాలని
# విద్యాశాఖ మంత్రిని కోరిన ప్రభు



**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:** ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య వసతులు కల్పించాలని రాష్ట్రవిద్యాశాఖ మంత్రి ఇంద్రారెడ్డిని నంది అవార్డు గ్రహీత ప్రభాకర్ (ప్రభు) హైదరాబాద్‌లోని శ్రీనగర్ కాలనీలో తన నివాసంలో మంగళవారం మర్యాదపూర్వకంగా పుష్పగుచ్ఛం అందజేసి, రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నటువంటి నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్య, మధ్యాహ్నం భోజనం, మెరుగైన వసతులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా అంబాల ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల భవనాలు చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మాణం చేయకపోవడంతో పాఠశాల సమయంలో కాకుండా, ఇతర సమయాలలో గుర్తు తెలియని వ్యక్తులు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని, వెంటనే పాఠశాల భవనాలకు ప్రవారి గోడలు వెంటనే నిర్మాణాలు చేపట్టడానికి చర్యలు తీసుకోవాలని ప్రభు మంత్రి ఇంద్రారెడ్డిని కోరారు.

## ఈ నెల 25న జిల్లా కలెక్టరేట్‌తోపాటు మంథని తహశీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ఈ నెల 25న సోమవారం జిల్లా కలెక్టరేట్‌తోపాటు మంథని తహశీల్దార్ కార్యాలయంలో రెండు చోట్ల ఉదయం 10.30గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ కాన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌లు, మంథని డివిజన్ సంబంధించి మంథని తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలోజిల్లా కలెక్టర పాల్గొంటారని తెలిపారు. ప్రజలు జిల్లా కేంద్రంలో, మంథని డివిజన్ కేంద్రంలో డివిజన్‌లోని సమస్యలపై ప్రజావాణి కార్యక్రమంలో తమ సమస్యలను తెలుపుతూ ఆర్జీలను సమర్పించాలని తెలిపారు. జిల్లా అధికారులు కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో, మంథని డివిజన్ అధికారులు డివిజన్ కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ఉదయం 10గంటల నుంచి అందుబాటులో ఉండే విధంగా సకాలంలో హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు.

## నేడు మండలంలో మంత్రి పర్యటన

**పెగడపల్లి - ప్రభాతవార్త :** మండలంలో నేడు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పర్యటన ఉన్నట్లు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లోక మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి బండి వెంకన్న తెలిపారు. మొదటగా మద్దులపల్లిలో అభివృద్ధి పనులు, పెగడపల్లిలో ఎస్సీ హస్టల్ భవన నిర్మాణాకి భూమి పూజ, మండల పరిషత్ కార్యాలయంలో కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ, ల్యాగలమర్రి, దేవికొండ, నంచర్ల గ్రామాలలో ప్రజా ఆశీర్వద యాత్రలో పాల్గొంటారని తెలిపారు.

## నిర్మాణం పూర్తి అయిన పాఠశాల వంట గది ప్రారంభోత్సవం ఎప్పుడు ?

**చిగురుమామిడి,ప్రభాతవార్త:** చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామ ప్రాథమిక పాఠశాలలో నెలకొన్న సమస్యలపై గ్రామ యువకులు మంగళవారం రోజున స్పందించారు. విద్యార్థుల కోసం మద్యాహ్న భోజన తయారు నిమిత్తం నిర్మించి సంవత్సరం గడుస్తున్నా ప్రారంభోత్సవానికి నోచుకోవడం లేదని యువకులు బోయిని వంశీకృష్ణ, దామ శ్రీనివాస్, ఠాకూర్ రానా, బోయిని ప్రశాంత్, బోయిని విజయ్‌కుమార్‌లు ఆరోపిస్తు, నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ పాఠశాల ఆవరణంలో పల్లె ప్రకృతి వనం ఏర్పాటు చెయ్యడం వలన విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, ఇంకుడు గుంత నిర్మాణం ఇంకా పూర్తి చెయ్యకపోవడంతో అవస్థలు పడుతున్నారని, పాఠశాలలో విద్యార్థులకు కావల్సిన కనీస మౌళిక వసతులు కల్పించడం లేదని వారు వాపోతున్నారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలపై విద్యాశాఖ వెంటనే స్పందించాలని వారు కోరుతున్నారు.

